నేటి కందం- నేటికి అందం

పంచామృత సమ సిమకు
నంచిత ద్రోహమ్ము జరుగ నాక్రోశముతో
నించిన యుద్యమమును-వెల
యించగ జార్ఖండు రాష్ట్ర మేర్పాటయ్యెన్ !!

(15-11-2000 జార్ఖండ్ రాష్ట్రావతరణ)

సెల్:9494481210

# నేటి నిజం

తెలుగు దినపత్రిక

దోషులంటూ ఇళ్లుకూల్చే
దౌర్జన్యం పెను గాయం
చెల్లదంటూ కోర్టు తీర్పు
చెప్పె నేడు జన న్యాయం
సర్కారు ఎవరిదైనా
చెంపదెబ్బె ఇది నేడు
అధికారం అహంతోని
అడుగువేస్తే కదా కీడు

చురక

-వేల్పుల నారాయణ
9440433475

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 15-11-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:83 పేజీలు:6 వెల: రూ.1/-


## రైతుల ముసుగులోదాడి చేయడం సరికాదు - మంత్రి పొంగులేటి

హైదరాబాద్, నవంబర్ 14: రైతుల ముసుగులో అధికారులపై దాడి చేయడం సరికాదని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రైతులను నష్టపెట్టాలన్నది ఈ ప్రభుత్వ ఉద్దేశం కాదని, వారి సమస్యలను వినడానికి, పరిష్కరించడానికి ఈ ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందని చెప్పారు. లగచర్ల సంఘటను ప్రభుత్వం సీరియస్ గా తీసుకుందన్నారు. ఈ రోజు అధికారులపై దాడి జరిగినట్లు గానే ..రేపు రాజకీయ నాయకులపైనా, ప్రజలపైనా జరిగితే ప్రభుత్వం చూస్తూ ఊరుకుంటుందా.. అని ప్రశ్నించారు. ఎవరిపైనా దాడి జరిగినా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.

జిల్లా ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్‌గా ఉన్న కలెక్టర్‌పైనే హత్యాయత్నం చేయడానికి కుట్ర పన్నారని మంత్రి పొంగులేటి అన్నారు. అధికారుల మీద దాడి అనేది మన మీద మనం దాడి చేసుకున్నట్లే అని అన్నారు. కుట్ర పూరితంగా అధికారులను రైతులకు దూరం చేసే ప్రయత్నం కొంతమంది చేస్తున్నారని ఆరోపించారు.

రైతుల ముసుగులో కొంతమంది గులాబీ గూండాలు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి పొంగులేటి అన్నారు. గులాబీ గూండాల కుట్రలను రైతాంగం అర్థం చేసుకోవాలని కోరారు. ప్రజలను కాపాడుకున్నట్లే, అధికారులను కాపాడుకోలేకపోతే పని చేయడానికి ఏ అధికారి ముందుకు వస్తారు? అని ప్రశ్నించారు. బీఆర్ ఎస్ ప్రభుత్వం అధికారం వెలగబెట్టిననాడు ఇదే పద్ధతి చేశారా.. అని నిలదీశారు.

ఏం తప్పుచేశారని ఆనాడు ఖమ్మంలో మిర్చి రైతులకు సంకెళ్లు వేసి జైల్లో పెట్టారని పొంగులేటి ప్రశ్నించారు. మల్లన్నసాగర్ లో రైతులను దేశద్రోహులుగా చిత్రీకరించారని గుర్తు చేశారు. పిల్లా, పాపా, ముసలి అనే తేడా లేకుండా రాత్రికి రాత్రి వారిని అరెస్ట్ చేసి సంకెళ్లు వేసిన సంగతి మరిచారా? అని నిలదీశారు. ఎగిసి ఎగిసి పడుతున్న కేటీఆర్ నియోజకవర్గం సిరిసిల్లలో దళితులకు బేడీలు వేసిన సంగతి మరిచిపోయారా? అని అంటూ లగచర్లలో ఆ పరిస్థితి లేదు కదా? అని చెప్పారు.

## సెక్రటేరియట్ వెనుక కూలిన భారీ వృక్షం.. వ్యక్తికి గాయాలు

హైదరాబాద్ : డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం వెనుక భాగంలోని మింట్ కాంపౌండ్‌లో ఓ భారీ వృక్షంకూలింది. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తికి గాయాల య్యాయి. ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్ ముందు ఒక్కసారిగా అటువైపుగా వెళ్తున్న ఆటోపై కూలింది. ఈ ప్రమాదంలో ఒకరు గాయపడగా స్థానికులు హాస్పిటల్‌కు తరలించారు. కాగా, ప్రమాద సమయంలో వెహికిల్స్ రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వృక్షాన్ని తొలగించి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

## మీ భవిష్యత్తునే రాష్ట్ర భవిష్యత్తుగా చూస్తాం : డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్, నవంబర్ 14:మీ భవిష్యత్తు.. రాష్ట్ర భవిష్యత్తుగా ప్రజా ప్రభుత్వం చూస్తుంది. ఎన్ని ఒడిదుడుకులు అయినా ఎదుర్కొంటాం.. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎన్ని కోట్లయినా ఖర్చు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు వెల్లడించారు.

గురువారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన బాలల దినోత్సవ వేడుకల కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "భవిష్యత్తు ఈ రోజు కోసం సిద్ధపడే వారిదే" అని చెప్పిన మహనీయుడు పండిట్ జవహర్లాల్ నెహ్రూ ఆలోచనలను ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ముందుకు తీసుకుపోతున్నదని అన్నారు.

విద్య వ్యవస్థకు పునాదులు వేసిన నెహ్రూ బాటలోనే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడానికి రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు ఐదు వేల కోట్ల రూపాయలు వెచ్చించిందని వెల్లడించారు.

అదే విధంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను ఏర్పాటు చేసి పాఠశాలల మరమ్మత్తులకు 100 కోట్లకు పైగా కేటాయించి విద్యార్థులకు సకల సౌకర్యాలు వసతులు కల్పించిందన్నారు. గత 10 ఏళ్లు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు పోషకాహారం అందించడానికి మెస్ ఛార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచలేదన్నారు.

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి మండలి సభ్యులందరం ఆలోచన చేసి విద్యార్థులకు 40% మెస్ చార్జీలు పెంచామన్నారు. గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పాఠశాలల ప్రారంభం రోజున విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫార్మ్ అందించలేదన్నారు.

ప్రజా ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం పాఠశాల ప్రారంభమైన రోజునే రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలను అందించిందని వివరించారు.

దేశానికి స్వాతంత్రం సిద్ధించిన తర్వాత గుండు సూది సైతం ఉత్పత్తి చేయలేని ఈ దేశంలో పంచవర్ష ప్రణాళికలు ఏర్పాటు చేసి భారతదేశం యొక్క పారిశ్రామికీకరణ, శాస్త్రీయ అభివృద్ధి, విద్యా విస్తరణకు నెహ్రూ పునాదులు వేసినందునే అంతరిక్షంలోకి రాకెట్లను పంపే అభివృద్ధికి దేశం పురోగతి చెందిందని వెల్లడించారు.

ఆధునిక దేవాలయాలు పిలుచుకునే బహులార్థక సార్థక ప్రాజెక్టులు ఆయన ఆలోచనలే అని చెప్పారు. కృష్ణానదిపై నాగార్జునసాగర్, గోదావరి నదిపై ఎస్సారెస్పీ ప్రాజెక్టులు నిర్మించి ఈ రాష్ట్రం మీదుగా రెండు జీవ నదులు పారించేందుకు చాచా నెహ్రూ వేసిన పునాదుల ఫలితంగానే తెలంగాణలో లక్షల ఎకరాలకు, వేల గ్రామాలకు సాగు తాగు నీరు అందుతున్నదన్నారు.

శాస్త్రీయ విద్య, ఉపాధి కల్పనకు ఐఐటీలు, ఎయిమ్స్ వంటి సంస్థల స్థాపనకు నెహ్రూ వేసిన పునాదులే అని చెప్పారు. భిన్నత్వంలో ఏకత్వంతో ఈ దేశాన్ని నడిపి అటు అమెరికా కూటమి ఇటు రష్యా కూటమికి దూరంగా అలీన విధానంతో సమదూరం పాటించి స్వతంత్రంగా వ్యవహరించి ప్రపంచ దృష్టిని మన తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ ఆకర్షించారని పేర్కొన్నారు.

ప్రజాస్వామ్యం, లౌకికవాదాన్ని ప్రగాఢంగా విశ్వసించిన నెహ్రూ జీవితం ఆయన అనుసరించిన అలీన విధానం అమలు చేసిన పంచవర్ష ప్రణాళికలు సైంటిఫిక్ టెంపర్మెంటు ఈ దేశానికి ఇప్పటికీ ఎప్పటికీ దశా దిశా నిర్దేశంగా ఉంటాయన్నారు.

## గవర్నర్ తీరును ఆక్షేపించడం అజ్ఞానమే

-లీగల్ ఓపినియన్ కు సమయం పడుతుంది
-మీ రెండు పార్టీలు ఒక్కటే.. నిందలు మాత్రం మాపైనా
-దాడి మీరు ప్రాతినిధ్యం వహించే చోటే జరిగింది..
-వెళ్లండి..అక్కడి ప్రజలతో మాట్లాడండి
-సిఎం రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ హితవు

న్యూఢిల్లీ, నవంబర్ 14 సీఎం రేవంత్ రెడ్డి మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. కేసుల అనుమతి ఇచ్చే విషయంలో గవర్నర్ ఏ నిర్ణయం తీసుకోవాలన్నా లీగల్ ఒపీనియన్ తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ క్రమంలో కొంత జాప్యం జరిగితే తొందరపాటుగా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. అంతమాత్రాన బీజేపీ, బీఆర్ఎస్ ఒకటే చెప్పడం అవివేకమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కొత్త ఢిల్లీలో నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, అవినీతి ఎక్కడ జరిగినా విచారణ జరపాలన్నది మా డిమాండ్ అన్నారు. కాళేశ్వరం మీద సీబీఐ విచారణకు డిమాండ్ చేశామమని, మరి మీరు విచారణ కోరారా.. అని రేవంత్ ను ప్రశ్నించారు. తెలంగాణ అభివృద్ధికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వ్యవహరిస్తున్నాయని తెలిపారు. వైఫల్యాలను, అసమర్థత నుంచి దృష్టి మళ్లించేందుకు రెండు పార్టీలు పోటీ పడుతున్నాయని తెలిపారు.

ఇక, కేటీఆర్, కేసీఆర్ ఇచ్చే సర్టిఫికెట్లు తమకు అవసరం లేదన్నారు. వారి హయాంలో ప్రధాని తెలంగాణకు వచ్చి ప్రాజెక్టులు ప్రారంభించడానికి వస్తే బయటకు రాని కేసీఆర్, కేటీఆర్ కు మాట్లాడే అర్హత లేదన్నారు. కలెక్టర్ మీద దాడిని ఖండిస్తున్నామని, అలాగే గ్రామస్తుల మీద అక్రమ కేసులు పెట్టడం కూడా సరికాదని అన్నారు. సీఎం సొంత నియోజకవర్గంలో ఈ జరిగిన ఘటనపై వెంటనే రేవంత్ స్పందించి అక్కడి ప్రజలతో స్వయంగా మాట్లాడాలని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలపై కిషన్ రెడ్డి మాట్లాడుతూ, మహారాష్ట్ర, ఝార్ఖండ్ లలో బీజేపీ అధికారంలోకి రాబోతుందన్నారు.

## ఛత్రపతి శివాజీ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపులు

ముంబై నవంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ముంబైలోని ఛత్రపతి శివాజీ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపులు వచ్చాయి. విమానాశ్రయాన్ని పేల్చేసేందుకు కుట్ర జరుగుతోందంటూ బుధవారం మధ్యాహ్నం సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ కంట్రోల్ రూమ్‌కు ఫోన్ కాల్ వచ్చింది. అజర్‌బైజాన్ కు వెళ్తున్న మహమ్మద్ అనే ప్రయాణికుడు విమానంలో పేలుడు పదార్థాలను తీసుకెళ్తున్నట్లు సదరు కాలర్ హెచ్చరించాడు. బెదిరింపు కాల్‌తో అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ వెంటనే సహార్ పోలీసులను అప్రమత్తం చేసింది. రంగంలోకి దిగిన పోలీసులు విమానాశ్రయం ఆవరణలో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేశారు. ఎయిర్‌పోర్ట్‌లో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ఈ ఘటనతో ముంబై ఎయిర్‌పోర్ట్‌లో తీవ్ర కలకలం సృష్టించింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కార్యక్రమం

ఖమ్మం, నవంబర్ 14 (నేటినిజం ప్రతినిధి) : ఖమ్మం నగరంలోని ముస్తఫానగర్ శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సేఫ్ ఇండియా యాక్టివిటీలో భాగంగా ట్రాఫిక్ రూల్స్ పాటించని, హెల్మెట్ ధరించని వారికి వినూత్నంగా ప్రచారం చేసి గులాబీ పువ్వును వాహనదారులకు స్కూల్ పిల్లలు అందించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీ, సీఐలు, ఎస్ఐలు, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు, తదితరులున్నారు.

## మాదిగ కార్పొరేషన్ చైర్మెన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవికి బీసీ సంఘాలు అభినందనలు

అమరావతి నవంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); ఆంధ్రప్రదేశ్ నూతన మాదిగ కార్పొరేషన్ చైర్పర్సన్ గా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుచే నియమితురాలైన మాజీ శాసన సభ్యురాలు ఉండవల్లి శ్రీదేవి ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ వ్యవహారాల ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్ బీసీ సంఘ నాయకులు తాటికొండ రంగబాబు ఆంధ్రప్రదేశ్ కార్పొంటర్స్ యూనియన్ అధ్యక్షుడు కే రాఘవేంద్ర ఆంధ్రప్రదేశ్ బిజెపి విశ్వకర్మ కౌన్సిల్ యోజన కన్వీనర్ బీసీ నాయకులు తోలేటి సురేష్ పిళ్ళా దినేష్ కృష్ణ మల్లికార్జున్ కోయదొరతో కలిసి అభినందనలు తెలిపారు. బీసీ నాయకులు మరింత ధైర్యంగా చైతన్యవంతమైన మాదిగ యువత ఉపాధి ఉద్యోగ అవకాశాల్లో కేంద్ర స్థాయి పథకాలు కూడా రాష్ట్రం లో మాదిగ యువతకి తీసుకువచ్చి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నమ్మకాన్ని మాదిగ యువతి యువకుల భవిష్యత్తుని ముందుకు తీసుకు వెళ్లాలని వేణుమా ధవ్ ఆకాంక్షించారు. ఇప్పటికే ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు వద్ద మరియు అమరావతి రైతుల వద్ద అధికార పార్టీని లెక్క చేయక రాజధాని భవిష్యత్తు రాష్ట్రంలో యువత భవిష్యత్తు అభివృద్ధి చెందాలంటే తప్ప నిసరిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి వల్లే సాధ్యమని. నమ్మి ఆ విధంగా తన రాజకీయ భవిష్య త్తుని ఫణంగా పెట్టి తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు వెంట నడిచి రాష్ట్రంలో అన్ని వర్గాల చేత శభాష్ అనిపించుకొని ఉండవల్లి శ్రీదేవి రాష్ట్రంలో మాదిగ కార్పొరేషన్ ద్వారా మరింత మంచి పేరు తెచ్చుకోవాలని బీసీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు

## ఆర్మీ జవాన్ ఆత్మహత్య.. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఘటన

బిజినేపల్లి, నవంబర్ 14 : ఆర్మీ జవాన్(ంతీఎఎ తీజీలిజీన) ఆత్మహత్య చేసుకున్న సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లాలో(ఔజీణజీతీఎబీతీనినీశ్రీ) చోటు చేసుకున్నది. పోలీసుల కథనం మేరకు.. బిజినేపల్లి మండలం మమ్మాయిపల్లికి చెందిన సోల్జర్ శివయ్య(28) కొన్ని రోజుల కిందట సెలవు పై ఇంటికొచ్చాడు. కాగా గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే అనారోగ్య కారణాలతోనే ఇంట్లోని సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. అతడికి భార్యతోపాటు ఇద్దరు సంతానం ఉన్నారు. మృతుడి తల్లి నీలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నటుల ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన లింగంపేట ఎస్ఐ

కామారెడ్డి, నవంబర్ 14: కామారెడ్డి జిల్లా లింగంపేట ఎస్ఐ అరుణ్, రైటర్ రామస్వామి లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీకి పట్టుబడ్డారు. ఒక కేసు విషయంలో ఎస్ఐ డబ్బులు డిమాండ్ చేయగా బాధితుడు ఏసీబీని ఆశ్రయించినట్లు తెలిసింది. వారి సూచనలు మేరకు డబ్బులు ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, నాలుగు రోజుల క్రితమే నిజామాబాద్ జిల్లా వర్ని ఎస్ఐ ఏసీబీకి చిక్కగా..వారం తిరగకముందే మరో ఎస్ఐ ఏసీబీకి పట్టుబడటం జిల్లాలో చర్చనీయాంశమైంది. మరోవైపు జిల్లాలో ఏసీబీ వరుస దాడులతో అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బాధితులతో ఢిల్లీ వెళ్తా.. ఎస్టీ కమిషన్ ముందు పెడ్తా



హైదరాబాద్, నవంబర్ 14:లగచర్ల గ్రామస్థులకు న్యాయం జరిగే వరకు తాను ఊరుకోనని.. బాధితులను ఢిల్లీ తీసుకుపోయి జాతీయ మానవ హక్కుల కమిషన్, ఎస్సీ, ఎస్టీ కమిషన్ వద్దకు తీసుకెళ్లి అర్జిస్తామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ తేల్చి చెప్పారు. తెలంగాణ భవన్ నేడు మరోసారి జనతా గ్యారేజ్ గా మారింది. లగచర్ల బాధిత మహిళలు తరలివచ్చి కేటీఆర్ సమావేశమై వారి బాధలను చెప్పుకున్నారు..

నిన్న రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి వచ్చి సంతకాలు చేసి మా భూములను ఫార్మా కంపెనీకి ఇవ్వాలని చెప్పారు. మా ఆయనను పోలీసులు కొట్టారు.. నేను గర్భవతిని అంటూ కేటీఆర్‌తో ఓ బాధితురాలు తన గోడును కన్నీళ్లతో వెళ్లబోసుకుంది..

మా భూమి, ఇండ్లు పోతదని మేము కొట్లాడుతున్నాము కాని మా ఇంట్లోకి రాత్రి పూట దూరి మమ్మల్ని ఇలా కొడతారని మేము అనుకోలేదు మేము భయానికి అడివిలో పడుకుంటున్నాము అంటూ మరో మహిళ గోల్లు మంది.

మా పెద్ద కొడుకుకి ఊరికి శిక్ష వేస్తామని చెప్తున్నారు అంటూ కేటీఆర్ వద్ద కంటతడి పెట్టుకుంది ఈ గ్రామస్తురాలు.. మా భూములు ప్రాణాలు పోయినా ఇచ్చేది లేదని, ఈ నేల తమకు తరతరాలుగా తమ కుటుంబాలకు తిండిపెడుతున్నదని బతుకు ఇస్తున్నదని తేల్చి చెప్పారు.

ఈ సందర్భంగా బాధితులకు తామ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కేసీఆర్ తరపున మాట ఇస్తున్నాం. మీ మనువండ్లు, పిల్లలు, భర్తలు ఇంటికి తిరిగి వచ్చే దాకా మేం చూసుకుంటాం. అండగా నిలబడుతాం. ఆందోళన చెందకండి.. కోర్టుకు పోయి కొట్లాడుతాం. అర్థం పర్థం లేకుండా భూమి గుంజుకుంటాం అంటే ఊరుకోమని మహిళలు చెబుతున్నారు. జానెడు భూమి కోసం తలలు పగులగొట్టుకుంటాం.. కొట్లాడుతాం. మా ప్రాణం పోయినా భూమి ఇవ్వం అని మహిళలు చెబుతున్నారని కేటీఆర్ తెలిపారు.

లగచర్ల తండాల మహిళలు మాటలు విన్నాను. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, అడ్డగోలుగా మాట్లాడుతున్న మంత్రులను ఒక్కటే అడుగుతున్నా. మేం రెచ్చగొడితే, మేం పైసలు ఇస్తే కొట్లాడమంటే కొట్లాడేవారిలాగా వీళ్లు కనబడుతున్నారా..? బాధిత మహిళలు ఇంత స్పష్టంగా, డైరెక్ట్‌గా చెబుతున్నారు. భూములు తీసుకుంటామని నోటీసులు ఇవ్వలేదు. చెప్పలేదు. ఫార్మా కంపెనీ వల్ల లాభం ఏంటో చెప్పలేదు. 9 నెలల నుంచి ఆందోళన చేస్తుంటే ఏ ఒక్కరు కూడా పట్టించుకోలేదు. ఎన్నికల తర్వాత మరుసటి నెల నుంచి పంచాయితీ జరుగుతుందని బాధిత మహిళలు తెలుపుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు.

ఇంత మంది ఆవేదనను రాజకీయ కుట్రగా చిత్రీకరించి, భూములు గుంజుకునే కుట్ర చేస్తోంది ప్రభుత్వం. కచ్చితంగా న్యాయ పోరాటం చేసి అడ్డుకుంటాం. పూర్తి స్థాయిలో అండగా ఉంటాం. న్యాయం చేసే ప్రయత్నం చేస్తాం. లగచర్లలో అరెస్టు అయిన వారికి చిత్రహింసలు పెడుతున్నారు. నడవలేని, మాట్లాడలేని పరిస్థితిలో ఉన్నారు. జాతీయ, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌ను కోరుతున్నాను.

ఈ ఘటనను నువ్వోటోగా తీసుకుని వెంటనే విచారణ చేయండి. జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేయాలని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణను కోరుతున్నాను. పౌర, గిరిజన, మహిళ సంఘాలు కూడా ఈ దురాగతాలపై, కితరాక చర్యలపై స్పందించాలి. రాజకీయ రంగు పులిమి ఇంత మంది గొంతు కోసే ప్రయత్నం చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. భూములు లాక్కొనే ప్రయత్నం చేస్తున్నది. దుర్మార్గపు ప్రభుత్వాన్ని ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉందని కేటీఆర్ స్పష్టం చేశారు.

అన్ని వర్గాల ప్రజలను అన్యాయం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి సంగతి తేలుస్తామన్నారు. తాను ఏం తప్పు చేయలేదని.. అందుకే నేను ఎవరికీ భయపడనని తేల్చిచెప్పారు. నేను డ్రగ్స్ తీసుకోలేదు, ఫోన్లు ట్యాపింగ్ చేయలేదు, అవినీతి అంతకన్నా చేయలేదు. మోడీనే మోడీయా బోడీయా ఏం పీక్కుంటారో పీక్కో అన్నాను. చిట్టి నాయుడికి కూడా అదే చెబుతున్నా?ఏం పీక్కుంటావో పీక్కో. మళ్లీ సవాల్ చేస్తున్న.. ఈ రేస్ అయిన ఇంకేదైనా కేసులోనైనా అరెస్ట్ చేస్తే చేసుకోండన్నారు. అక్రమ కేసులను ఎదుర్కొనే ధైర్యం నాకు ఉందని.. ఇలాంటి వాళ్ళను చాలా మందిని చూశామన్నారు.

అరెస్ట్ అయి జైలు నుంచి విడుదలయ్యాకా రెట్టించిన ఉత్సాహంతో మీ అక్రమాలపై పోరాడాతానని తెల్చి చెప్పారు.. రేవంత్ రెడ్డి సీఎం పోస్ట్?లో ఇంకా ఎన్ని రోజులు ఉంటావో తెలియదు.. ముందు నీ సీఎం కుర్చీ కాపాడుకో అని ఎద్దేవా చేశారు. ఉత్తమ్, భట్టి నీ కుర్చీలో కూర్చుంటారని.. బాంబులు పేల్చేది నీ మీదనే.. మీ పార్టీ లోనేనని కీలక వ్యాఖ్యలు చేశారు. మూసీ కోసం రేవంత్ రెడ్డి కొత్తగా చేసేదేమి లేదని.. కేవలం డబ్బు దండుకోవడం కోసమే మూసీ టాపిక్ ఎత్తుకున్నారని ఆరోపించారు. డీఏఆర్ లేకుండానే రూ. లక్ష 50 వేల కోట్ల అయితవని ఎలా చెప్పారని నిలదీశారు. మూసీ పేరుతో ఢిల్లీకి డబ్బులు పంపేందుకు ప్లాన్ చేశారని విమర్శలు గుప్పించారు.

లగచర్ల దాడి కేసులో అరెస్ట్ అయిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేంద్ర రెడ్డి రిమాండ్ రిపోర్ట్ ఒక బోగస్ అని కోర్టు చెప్పిందని కేటీఆర్ అన్నారు. పోలీసులు కిరాతంగా వ్యవహరిస్తు?న్నారని.. సీఎం రేవంత్ రెడ్డి ప్రవేట్ సైన్యం లాగ పరిస్థితి తయారైందని మండిపడ్డారు. రైతులు, బీఆర్ఎస్ కార్యకర్తలను ఉగ్రవాదులను అరెస్ట్ చేసినట్లు చేస్తు?న్నారని పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ అధికారంలోకి వస్తామని, ఇప్పుడు ఎపిలో కష్టాలు పడుతున్న అధికారులలాగానే మరిన్ని కష్టాలు పడాల్సి ఉంటుందని హెచ్చరించారు.


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం-భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో

కిన్నెర ఆర్ట్ థియేటర్స్

సంప్రదాయ కళల ఉత్సవం

TRADITIONAL ART FORM FESTIVAL

2024 నవంబర్, 19 నుండి 22వ తేదీ వరకు ప్రతిరోజు సా॥ 6 గంటలకు
రవీంద్రభారతి (మెయిన్ హాల్), హైదరాబాద్

మంగళవారం 19 నవంబర్ 2024
సా॥ 6:00 నుండి 6:30 : ప్రారంభోత్సవం
సా॥ 6:30 నుండి 7:00 : పద్మశ్రీ పురస్కార గ్రహీత శ్రీ కనక రాజు శిష్యులు- శ్రీ సుదర్శన్ బృందంచే గుస్సాడి నృత్యం, ఆసిఫాబాద్, కొమురంభీమ్ జిల్లా
సా॥ 7:00 నుండి 7:30 : శ్రీ రాజయ్య బృందంచే - కొమ్ము కోయ - చింతూరు, భద్రాచలం జిల్లా.
సా॥ 7:30 నుండి 8:30 : తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం సమర్పించు జానపద సంగీత, నృత్య వైభవం - సమర్పణ : శ్రీ వంగ శ్రీనివాస్ గౌడ్

బుధవారం 20 నవంబర్ 2024
సా॥ 6:00 నుండి 6:45 : శ్రీ దొంతగాని వేంకటేశ్వర్లు బృందంచే (గుళ్ళపాడు, సూర్యాపేట జిల్లా) సీతా కల్యాణం బుర్రకథ
సా॥ 6:45 నుండి 7:15 : సభాకార్యక్రమం
సా॥ 7:15 నుండి 8:30 : డా॥ వేదాంతం రామలింగశాస్త్రి బృందంచే భక్త ప్రహ్లాద - కూచిపూడి యక్షగానం

గురువారం 21 నవంబర్ 2024
సా॥ 6:00 నుండి 7:00 : చయ నాటక బృందంచే (అనంతపురం) పద్మశ్రీ పురస్కార గ్రహీత శ్రీ దలవాయి చలపతిరావు సమర్పించు సుందరకాండ తోలుబొమ్మలాట - దర్శకత్వం: శ్రీ యస్. చితంబర రావు, భద్రవరం
సా॥ 7:00 నుండి 7:30 : సభాకార్యక్రమం
సా॥ 7:30 నుండి 8:30 : శ్రీ ఆంజనేయస్వామి బృందం (గద్వాల్) సమర్పించు మైరావణ వధ తోలుబొమ్మలాట - దర్శకత్వం: శ్రీ కె. ప్రసాద్

శుక్రవారం 22 నవంబర్ 2024
సా॥ 6:00 నుండి 7:00 : పద్మశ్రీ పురస్కార గ్రహీత శ్రీమతి ఉమామహేశ్వరి భాగవతారిణి గారిచే రుక్మిణీ కల్యాణం - హరికథాగానం
సా॥ 7:00 నుండి 7:30 : సభాకార్యక్రమం
సా॥ 7:30 నుండి 8:30 : శ్రీమతి పద్మాలయ ఆచార్య భాగవతారిణి -నాగర్‌కర్నూల్ గారిచే పార్వతి కల్యాణం - హరికథాగానం

డా॥ ఆర్. ప్రభాకరరావు, ఐ.పి.ఎస్. (ఆ.), అధ్యక్షులు
మద్దాళి రఘురామ్, కార్యదర్శి

# గురు నానక్ దేవ్ జీ 555వ జయంతి ఉత్సవాలు

**(15 నవంబర్ "గురు నానక్ దేవ్ జీ జయంతి" సందర్భంగా)**

సిక్కుల తొలి పవిత్ర గురువు గురు నానక్ 555వ జయంతిని 15 నవంబర్ 2024న ప్రపంచవ్యాప్తంగా సిక్కు మతస్థులు, ఇతర అభిమానులు పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతోంది. గురు నానక్ జయంతిని "గురుపూరబ్ లేదా ప్రకాశ్ ఉత్సవ్" పేరుతో కూడా నిర్వహిస్తారు. హిందూ క్యాలెండర్ ప్రకారం ప్రతి ఏట కార్తీక పూర్ణిమ పవిత్ర గడియల్లో గురు నానక్ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. పది మంది సిక్కు గురువుల జాబితాలో తొలి వారైన గురు నానక్ ఒక ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, రచయిత, ప్రవచనకర్త, తత్వవేత్త. ఆయన సిక్కు మత స్థాపకులుగా సమానత్వం, సాంఘిక దురాచారాలను ఎండగట్టడం, దేవుడు ఒక్కడే అని బోధించడం, కులమతరహిత మానవ సమాజం, కరుణ, దయ, శాంతియుత సహజీవనం, నిస్వార్థ సేవానిరతి, ఐక్యత, మానవీయత లాంటి సద్గుణాలను ప్రభోధిస్తూ తన ఏడు దశాబ్దాల జీవితాన్ని మానవీయ విలువల బోధనలతో అంకితం చేశారు.

555వ గురు నానక్ జయంతి ఉత్సవాలు:

గురు నానక్ జయంతి పుణ్యగడియల్లో భక్తకోటి పలు ఆధ్యాత్మిక, సామాజిక చైతన్య సేవా కార్యక్రమాలను భారీ స్థాయిలో నిర్వహిస్తారు. జయంతి వేడుకల్లో భాగంగా 48 గంటల పాటు నిర్విరామంగా గురు గ్రంథ్ సాహెబ్ మత గ్రంథ 'అఖండ పఠనం', నగర కీర్తన, భక్తి గీతాలాపనలు, సామూహిక భోజనాలు, గురుద్వారలో ప్రార్థనలు, సామాజిక సేవా కార్యక్రమాలు లాంటి పలు వేడుకలను పరమ భక్తితో నిర్వహిస్తారు.

గురు నానక్ దేవ్ జీ బోధనలు:

గురు నానక్ అమూల్య బోధనల్లో భగవంతుడు ఒక్కడే (ఏక్ ఓంకార్) అంటూనే నీతి నిజాయితీ, నైతికత, దాన గుణం, భగన్నామస్మరణం, మానవాళి ఐక్యత లాంటి అన్ని కాలాలకు ఆమోదయోగ్యమైన అమూల్య ప్రవచన బోధనలు చేశారు. మనకు ఉన్న దానిని ఇతరులతో పంచుకోవడం, నైతిక విలువలకు కట్టుబడి సంపాదించడం, అందరి క్షేమాన్ని కోరడం, సత్యాన్నే నిర్భయంగా మాట్లాడడం, మూఢ నమ్మకాలను వదిలి భక్తి నిండిన మనసులతో ప్రార్థనలు చేయడం, ప్రేమ, దయ, కరుణ, వినమ్రతను పాటించడం మన కనీస కర్తవ్యం అంటూ బోధనలు చేశారు.

గురు నానక్ జీవిత చరిత్రలో ముఖ్యాంశాలు:

నేటి పాకిస్తాన్‌లోని లాహోర్ సమీప "రాయ్ భోయ్ ది తల్వండీ" అనే గ్రామంలో 15 ఏప్రిల్ 1469న జన్మించిన గురు నానక్ జన్మించారు. 1487లో మాతా సులక్నీని వివాహమాడి ఇద్దరు పిల్లలకు జన్మనిచ్చారు. చిన్నతనం నుంచే ఆధ్యాత్మిక అంశాల పట్ల ఆసక్తి చూపుతూ సామాజిక అసమానతలు, కులమత విభేధాలను వ్యతిరేకించారు. తన 16వ ఏట పలు మత గ్రంధాలను అవపోసన పట్టి సంస్కృతం, పార్సీ, హిందీ భాషల్లో ప్రావీణ్యం పొందారు. తన 30వ ఏటనే ఆధ్యాత్మిక మేల్కొలుపును పొంది సమానత్వం, కరుణ, భక్తి భావనలను నాటి ప్రజానీకానికి బోధించారు. తన 70వ ఏట 22 సెప్టెంబర్ 1539 రోజున కన్ను మూసిన గురు నానక్ పార్థివ దేహం కనిపంచలేదని మత గ్రంధాలు పేర్కొంటున్నాయి.

నేటి డిజిటల్ యుగంలో కూడా గురు నానక్ బోధనలు పౌర సమాజాన్ని ప్రభావితం చేయడం, ఆయన చూపిన దారిలో మానవీయ విలువకు కట్టుబడి మన జీవితాలను సుసంపన్నం చేసుకోవడం, ఆధ్యాత్మిక చింతనతో జీవితాన్ని పరిపూర్ణంగా జీవించడం, ప్రపంచ శాంతికి ప్రతి ఒక్కరం దోహదపడుతూ గురు నానక్ దేవ్ జన్మదినం రోజున మరోసారి ప్రతినబూనుదాం, వారి ప్రవచనాలను తూచాతప్పకుండా పాటిద్దాం.

– డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# 'ఆర్ఆర్ఆర్' లా రఘురామ సంచలనాలు సృష్టించాలి: చంద్రబాబు



అమరావతి, నవంబర్ 14: 'ఆర్ఆర్ఆర్' ఎంత సంచలనం సృష్టించిందో.. రాజకీయాల్లో డిప్యూటీ స్పీకర్ రఘురామ అంత సంచలనాలు సృష్టించాలని సీఎం చంద్రబాబు అన్నారు. : ఏపీ ఉపసభాపతిగా ఉండి నియోజకవర్గ ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు స్పీకర్ అయ్యన్న పాత్రుడు ప్రకటించారు. అనంతరం చంద్రబాబు,పవన్ కల్యాణ్ లు రఘురామ కృష్ణరాజును స్పీకర్ పోడియం వద్దకు తీసుకెళ్లి ఆ స్థానంలో కూర్చొబెట్టారు.. ఈ సందర్భంగా రఘురామ ముఖ్యమంత్రి పాదాలకు నమస్కరించారు.. డిప్యూటీ స్పీకర్ గా ఎన్నికైన ఆయనను మంత్రులు , కూటమి సభ్యులు అభినందించారు..

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, "నాటునాటు పాట ఎంత పాపులర్ అయిందో ఆర్ఆర్ఆర్ రచ్చబండ అంత పాపులర్ అయిందన్నారు. అయిదేళు జగన్ పై అలుపెరగని పోరాటం చేశారని ప్రశంసించారు.. ఈ సందర్భంగా ఆయనకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. . తెలుగుబిడ్డగా పంచెకట్టులో వచ్చిన రఘురామ.. స్పీకర్ స్థానానికి నిండుతనం తీసుకొచ్చారని ప్రశంసించారు. కొత్త బాధ్యతలో రఘురామను చూస్తే సంతోషం కలుగుతోంది" అని అన్నారు.

# ఆగ్రాలోని వాయుసేన కేంద్రంలో సీ-295 విమానాల పూర్తిస్థాయి సిమ్యులేటర్ శిక్షణ వ్యవస్థ ప్రారంభం

న్యూఢిల్లీ, నవంబర్ 14ఆగ్రా లోని వాయుసేన కేంద్రంలో సీ-295 తరహా విమానాల సిమ్యులేటర్ (నమూనా) వ్యవస్థను ఎయిర్ చీఫ్ మార్షల్, 'సెంట్రల్ ఎయిర్ కమాండ్' కమాండింగ్-ఇన్-చీఫ్, ఆశుతోష్ దీక్షిత్ నిన్న (నవంబర్ 11న) ప్రారంభించారు. పైలట్లకు నమూనా వ్యవస్థలో శిక్షణనిప్పడం వల్ల అమూల్యమైన వనరులు ఆదా అవుతాయి.

వాస్తవ పరిస్థితుల్లో మారుమూల ప్రాంతాల నుంచి పైలట్లు చేపట్టే సైనికుల/సరుకుల రవాణా, ప్యారా చూట్ల ద్వారా సరుకుల చేరవేత, ప్యారాచూట్ విన్యాసాలు, సేనల వైద్యపరమైన తరలింపు తదితర పనులకు సంబంధించిన శిక్షణను ఈ అత్యాధునిక సిమ్యులేటర్ వ్యవస్థల ద్వారా అందిస్తారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల శిక్షణను కూడా అందించి, పైలట్లను యుద&ధ సన్నద్ధులుగా తీర్చిదిద్దుతారు. అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో క్షణాల్లో కీలక నిర్ణయాలు తీసుకోవడం సహా పైలట్ల నైపుణ్యాలకు మెరుగులు దిద్దే సిమ్యులేటర్ శిక్షణ ద్వారా సైనిక చర్యల్లో భద్రత పెరుగుతుంది.

భారత వాయుసేనలోకి సీ-295 విమానాలను ప్రవేశపెట్టడం ద్వారా దేశ వైమానిక రంగానికి అనేక రకాల లబ్ధి చేకూరుతుంది. రవాణా విమానాల తయారీలో ప్రైవేటు రంగానికి భాగస్వామ్యం కల్పించడం వల్ల వైమానికరంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' ఆశయ సాకారం దిశగా తొలి అడుగులు పడుతున్నాయి.

# కందులు, మినుములు, శనగపప్పు, బఠాణీల దిగుమతులకు ఢోకా లేనందున పప్పు ధాన్యాల లభ్యతలో ఇబ్బంది ఏమీ లేదు: కేంద్రం

న్యూఢిల్లీ, నవంబర్ 14వినియోగదారు వ్యవహారాల విభాగం కార్యదర్శి నిధి ఖరే తో రష్యా వ్యవసాయ శాఖ ఉప మంత్రి శ్రీ మక్సిమ్ తిత్రోవ్ నాయకత్వంలోని ప్రతినిధి వర్గం నిన్న సమావేశమైంది. పప్పు ధాన్యాల వ్యాపారం రంగంలో సహకారాన్ని మరింత పెంచడానికి తీసుకోదగిన చర్యలపై ఈ సందర్భంగా చర్చించారు. గత కొంత కాలంగా భారత్ మసూర్ (పప్పుధాన్యాలు), పసుపు బఠాణీలను ప్రధానంగా రష్యా నుంచి దిగుమతి చేసుకొంటోంది. ఈ రెండే కాక, తన పప్పు ధాన్యాల ఉత్పత్తిని మినుములు, కందులకు కూడా విస్తరించాలని రష్యా భావిస్తోంది.

గత జులై నుంచి ఖరీఫ్ దిగుబడులతో పాటు, దిగుమతులపై తీసుకొంటున్న శ్రద్ధ కారణంగా కందులు, మినుములు, శనగపప్పు వంటి ప్రధాన పప్పుధాన్యాల విషయంలో సరఫరా పరంగా ఒత్తిళ్లు క్రమంగాను, చెప్పుకోదగిన స్థాయిలో తగ్గాయి. కంది పంట స్థితి బాగుంది; కర్ణాటకలో కొన్ని ప్రాంతాలలో కంది వంట చేతికందడం కాస్తంత ముందుగానే మొదలైంది. ఈ సంవత్సరం కందులు, మినుములు, శనగలు, బఠాణీల దిగుమతులు అధికంగా ఉండడంతో మొత్తంమీద పప్పుధాన్యాల లభ్యతలో ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పాలి. ఈ కేలండర్ సంవత్సరంలో కంది దిగుమతులు 10 ఎల్ ఎమ్‌టీ స్థాయిలో ఉండగా, మినుముల దిగుమతులు 6.40 ఎల్ ఎమ్‌టీ స్థాయిలో ఉన్నాయి. దీంతో కిందటి సంవత్సరంలో మొత్తం 12 నెలల్లో నమోదైన దిగుమతుల స్థాయిని ఇప్పటికే అధిగమించినట్లయింది. ఈ నెలలో ఆస్ట్రేలియా నుంచి శనగ దిగుమతులు పెద్ద ఎత్తున తరలివచ్చే సూచనలు ఉన్నాయి. పప్పు ధాన్యాలను దిగుమతి చేసుకొనే దేశాలను మరిన్నింటిని ఇటీవల జత పరచుకోవడంతో, ఆయా సరకులను మంచి ధరలకు రప్పించుకోవడం సరళతరంగా మారింది.

మరో పక్క వర్షాకాలం ముగిసిన తరువాత కూడా వానలు కురవడంతో కొన్ని రాష్ట్రాలలో శనగలు, కందులు, మినుములు, పెసర్ల రబీ కాలం నాట్ల ప్రక్రియ ఆరంభం కావడంలో కొంత ఆలస్యం అయినట్లు మొదట్లో వినవచ్చినప్పటికీ, పంటల విస్తీర్ణంలో అంతరం ఇప్పుడు క్రమంగా భర్తీ అవుతోంది. మంచి ధరలు లభిస్తున్న కారణంగా మొత్తం మీద సెంటిమెంట్ తో పాటు నాట్ల ధోరణి కూడా ఆశాజనకంగా ఉంది.

గత కొద్ది రోజులుగా పండగల కాలం కావడంతో, మండీలు మూతపడడంతో కొన్ని బజారులలో ఉల్లిపాయల సరఫరాకు తాత్కాలికంగా అంతరాయాలు ఏర్పడగా ఈ సమస్యను చక్కదిద్దడానికి ఉల్లిగడ్డల సరకు తరలింపులను పెంచడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ వారంలో ఢిల్లీ-ఎన్‌సీఆర్ కు మరో రెండు రేక్ ల ఉల్లిగడ్డను, గౌహతీకి ఒక రేక్ ఉల్లిగడ్డను 'నాఫెడ్ తెప్పించనుంది. విపణిలో ఉల్లిపాయల లభ్యతను పెంచడానికి రోడ్డు రవాణా ద్వారా ఉల్లి తరలింపులను పెంచనున్నారు. అలాగే రైళ్ళలోను, రహదారి రవాణా ద్వారాను ఎన్‌సీసీఎఫ్ (నేషనల్ కో-ఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్) నుంచి మరింతగా ఈ సరకును సమకూర్చనున్నారు. దీనికి తోడు పంజాబ్, హర్యానా, చండీగఢ్, హిమాచల్, జమ్మూ- కాశ్మీర్, ఢిల్లీ మొదలైన ప్రాంతాలలో ప్రజల అవసరాలను తీర్చడానికి సోనిపట్ లోని శీతల గిడ్డంగులలో నిల్వ ఉంచిన ఉల్లిపాయలను విపణిలోకి దించాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది. మార్కెట్లో చోటు చేసుకొంటున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తూ, ఉల్లి ధరలను నిలకడగా ఉంచడానికి తగిన చర్యలను తీసుకోవాలన్నదే ప్రభుత్వం సంకల్పం.

ఈ సంవత్సరంలో ఖరీఫ్ పంటకాలంలో వాస్తవంగా నాట్ల విస్తీర్ణం 3.82 లక్షల హెక్టార్లు. ఇది కిందటి సంవత్సరంలో నాట్లు వేసిన 2.85 లక్షల హెక్టార్ల కన్నా 34 శాతం అధికంగా ఉందని వ్యవసాయం - రైతుల సంక్షేమం విభాగం అంచనాలను బట్టి తెలుస్తోంది. నవంబరు మొదటి వారం వరకు చూసుకొంటే 1.28 లక్షల హెక్టార్లలో ఉల్లి పంట నాట్లు పూర్తికావడంతో, ఖరీఫ్ లో కూడా ఆలస్యంగా వేసిన ఉల్లి నాట్లు సాధారణ స్థాయికి చేరినట్లు తెలుస్తోంది.

ఈ సంవత్సరం ధరల స్థిరీకరణ లక్ష్యంతో ప్రభుత్వం 4.7 లక్షల టన్నుల రబీ పంట కాలపు ఉల్లిని నిల్వ చేసింది. ఈ సరుకును ఈ ఏడాది సెప్టెంబరు 5వ తేదీ మొదలు కిలో రూ.35 ధరకు చిల్లర విక్రయాల నిమిత్తం విడుదల చేయడంతో పాటు దేశంలోని ప్రధాన మండీలలో టోకు విక్రయాల ద్వారా కూడా వాటిని అందిస్తోంది. ఇప్పటి వరకు చూస్తే, నాసిక్, ఇతర కేంద్రాల నుంచి మొత్తం 1.50 లక్షల టన్నులకు పైగా బఫర్ ఉల్లి నిల్వలను వినియోగ కేంద్రాలకు ట్రక్కులలో తరలించారు.

అంతకు ముందు, కిందటి నెల 20న కందా ఎక్స్‌ప్రెస్ రైలులో పంపిన 1,600 ఎమ్‌టీ ఉల్లిపాయలు ఢిల్లీ లోని కిషన్ గంజ్ స్టేషన్‌కు చేరుకొన్నాయి. మరో 840 ఎమ్‌టీ ఉల్లిగడ్డలు కూడా రైల్ రేక్ ద్వారా ఢిల్లీకి చేరాయి.

ఇటీవల చెన్నైకీ, గౌహతికీ పెద్ద ఎత్తున ఉల్లిపాయల లోడులను పంపారు. 2024 అక్టోబరు 23న 840 ఎమ్ టీ ఉల్లిపాయలను నాసిక్ నుంచి చెన్నై కి రైల్ రేక్ ద్వారా తరలించగా ఆ లోడు అదే నెల 26న చెన్నైకి చేరింది. 840 ఎమ్ టీ ఉల్లిగడ్డలు రైల్ రేక్ ద్వారా ఈ నెల 5న గౌహతిలోని చంగ్ సారి స్టేషన్ కు చేరాయి. ఈ ఉల్లిపాయలను అసోమ్, మేఘాలయ, త్రిపుర తదితర ఈశాన్య ప్రాంత రాష్ట్రాలలోని వివిధ జిల్లాలకు పంపిణీ చేశారు.

మండీలలో ధరలు తగ్గడంతో టమాటాల చిల్లర ధరలు దిగివచ్చాయి. ఆజాద్‌పూర్ మండీలో వారంవారీ సగటు ధర 27 శాతం పడిపోయి, ఒక్కో క్వింటాలు రూ.4,000కు దిగివచ్చింది. అదే పింపల్‌గాఁవ్ లో చూస్తే ఒక్కో క్వింటాలుకు ధర 35 శాతం క్షీణించి రూ. 2,250 గా ఉంది. మదనపల్లిలో ఈ ధరలు 26 శాతం పడిపోయి, ఒక్కో క్వింటాలు రూ. 2,860 గా ఉంది. కోలార్ లో టమాటా వారంవారీ సగటు ధర 27 శాతం తగ్గి ఒక్కో క్వింటాలుకు రూ.2,250 గా ఉంది.

గత మూడు నెలల కాలంలో బంగాళాదుంప ఆలిండియా సగటు రిటైల్ ధరలు ఒక్కో కిలోకు సుమారు రూ. 37 వద్ద నిలకడగా ఉన్నాయి. పోయిన వారంలో ఆగ్రా లో వారం వారీ సగటు మండీ ధరలు 15 శాతం పడిపోయి, ఒక్కో క్వింటాలుకు రూ.1,860 గా ఉన్నాయి. మార్కెట్ ఇంటెలిజెన్స్ ఇన్‌పుట్స్ ప్రకారం చూసినప్పుడు, ఈ సంవత్సరం బంగాళాదుంప పంట విస్తీర్ణం మొత్తం మీద 16 శాతం పెరిగేందుకు అవకాశం ఉంది. పంజాబ్ లోను, ఉత్తరప్రదేశ్ లోని ఫరూఖాబాద్ ప్రాంతంలోను ఈ పంట విస్తీర్ణం 10 శాతం మేర పెరిగే సూచనలు ఉన్నాయి. మధ్య ప్రదేశ్ లో 80 శాతం నాట్లు పూర్తి అయ్యాయి. షాజాపూర్, ఇండోర్ లలో నాట్ల విస్తీర్ణం 8 శాతం మేర పెరిగింది. ఉజ్జయిని ప్రాంతంలో నాట్లు కిందటి సంవత్సరంతో సమాన స్థాయిలో ఉన్నాయి. పశ్చిమ బెంగాల్ లో నాట్ల ప్రక్రియ ఇంకా ఆరంభం కావలసి ఉంది. అయితే విత్తనాల విక్రయాలు గత సంవత్సరం కన్నా ఎక్కువగా ఉన్న సమాచారాన్ని బట్టి చూస్తే, అక్కడ నాట్ల ధోరణులు అధికంగా ఉంటాయని గ్రహించవచ్చు.

# హైదరాబాద్ లో నార్త్ ఈస్ట్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్ మెంట్ రోడ్ షోలో పాల్గొననున్న కేంద్ర ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ సుకాంత మజుందార్

న్యూఢిల్లీ, నవంబర్ 14ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఎమ్‌డీఓఎన్‌ఈఆర్) ఈ నెల 13న ఉదయం 10:30 గంటలకు హైదరాబాద్ లోని పార్క్ హయాత్ లో నార్త్ ఈస్ట్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్ మెంట్ రోడ్‌షో కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ఈ కార్యక్రమంలో మిజోరాం గవర్నరు డాక్టర్ హరి బాబు కంభంపాటి తో పాటు కేంద్ర ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ సుకాంత మజుందార్ కూడా పాల్గొననున్నారు. ఎమ్‌డీఓఎన్‌ఈఆర్ శాఖ సంయుక్త కార్యదర్శి మోనాలిసా దాస్ సహా ఆ శాఖకు చెందిన ఇతర ఉన్నతాధికారులు, వివిధ ఈశాన్య ప్రాంత రాష్ట్రాల ప్రతినిధులు సైతం ఈ కార్యక్రమంలో పాలుపంచుకొంటారు.

ఈశాన్య ప్రాంతంలోని రాష్ట్రాల ప్రభుత్వాలు, పరిశ్రమ భాగస్వామిగా ఎఫ్ఐఎంసీఐ ('ఫిక్కీ'), పెట్టుబడులను సమన్వయపరచే భాగస్వామిగా ఇన్వెస్ట్ ఇండియా ఈ కార్యక్రమానికి సహకారాన్ని అందిస్తున్నాయి.

ఈశాన్య ప్రాంత పెట్టుబడిదారుల శిఖరాగ్ర సమావేశానికి ముందస్తు సన్నాహకంగా ఏర్పాటు చేస్తున్న కార్యక్రమాలలో హైదరాబాద్ రోడ్‌షో ఓ భాగం. ఈ తరహా ప్రధాన కార్యక్రమాలలో హైదరాబాద్ రోడ్‌షో ఐదోది. ఈ రోడ్‌షోలో ఎనిమిది ఈశాన్య రాష్ట్రాలైన అరుణాచల్ ప్రదేశ్, అసోమ్, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, సిక్కిం, త్రిపురలకు చెందిన ప్రతినిధులు కొన్ని ప్రత్యేక అంశాలను ఆవిష్కరించనున్నారు. ఈ ఎనిమిది రాష్ట్రాలూ కీలకమైన ఐటీ ? ఐటీఈఎస్ (ఐటీ ఎనేబుల్డ్ సర్వీసెస్), ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం - వ్యవసాయ సంబంధిత రంగాలు, విద్య - నైపుణ్యాభివృద్ధి, క్రీడలు ? టూరిజం చాలా మందిని హైదరా బాద్‌లో నిర్వహించే రోడ్‌షో ఆకట్టుకొంటుందన్న అంచనాలు ఉన్నాయి.

అని ఆసక్తి చూపే ఔత్సాహిక ఇన్వెస్టర్లను

# శ్రీవారిని దర్శించుకున్న ఏపీ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

తిరుపతి, నవంబర్ 14:తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఏపీ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లురవీంద్ర దర్శించుకున్నారు. గురువారం ఉదయం విఐపీ విరామ సమయంలో సతీసమేతంగా పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో కొల్లు రవీంద్రకు వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

ఆలయం వెలుపల కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ? స్వామి వారి తిరుప్పావడ సేవలో దర్శించుకోవడం జరిగిందన్నారు. తిరుప్పావడ సేవలో స్వామి వారు అత్యంత శక్తివంతంగా కనిపించారని, రాష్ట్రాన్ని, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించే శక్తిని ఇవ్వాలని కోరుకున్నట్లు తెలిపారు. తిరుమలలో అన్ని విధాలా సమర్పులు జరుగుతున్నాయని? తిరుమలలో జరగరాని అపచారాలు జరిగాయని తెలిపారు.

# అరాచక శక్తులపై ఉక్కు పాదం.. విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు

**-బ్లేడ్, గంజాయి బ్యాచీలపై నిఘా**
**-హత్యాయత్నం కేసులో నలుగురి అరెస్టు**
**-పరారీలో ఉన్న వారి కోసం గాలింపు**
**-వైసీపీ నేత గౌతమ్ రెడ్డి పై ఉన్న కేసులపై పునర్విచారణ**

అమరావతి, నవంబర్ 14:అరాచక శక్తులపై ఉక్కు పాదం మోపుతున్నట్లు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు అన్నారు. ప్రధానంగా బ్లేడు, గంజాయి బ్యాచిలపై గట్టి నిఘా వేశామన్నారు. గురువారం విజయవాడ పోలీస్ కమిషనరేట్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

వరాలను కమిషనర్ వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి నలుగురిని అరెస్టు చేశామన్నారు. ఇంకా ఒకరు పరారీలో ఉన్నారని చెప్పారు. ప్రధాన నిందితుడు అనిల్ కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నారని తెలిపారు.

సత్యనారాయణపురంలో సుమారు ఐదు కోట్ల విలువైన స్థలాన్ని స్థానిక వైసీపీ నేత గౌతమ్ రెడ్డి కబ్జా చేసి అక్రమంగా భవనాలు నిర్మించాడని కమిషనర్ చెప్పారు. నగరానికి చెందిన స్వాతంత్ర సమరయోధుడు జి ఉమామహేశ్వరరావు లక్ష్మీనగర్ లో 325 గజాల స్థలం ఉందని, ఆయన మరణానంతరం ఆస్తి పంపకాలలో భార్యకు కుమారులకు సంక్రమించిందని తెలిపారు.

ప్రస్తుతం విజయలక్ష్మి పేరు మీద ఉన్న స్థలంపై గౌతమ్ రెడ్డి తనకున్న అధికార బలంతో కబ్జా చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు.

ఇదే క్రమంలో స్థల యజమాని పలుమార్లు స్థానిక మీడియాతో పాటు, సోషల్ మీడియాలో కూడా ఇదే విషయంపై పోస్టులు పెట్టడంతో రగిలిపోయిన గౌతమ్ రెడ్డి స్థల యజమాని హత్యకు కుట్ర పన్నినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. ఈ నెల ఆరవ తేదీ మధ్యాహ్నం నలుగురు వ్యక్తులు ఇంట్లోకి కత్తులతో విచక్షణారహితంగా దాడి చేసి హత్య చేసేందుకు ప్రయత్నించారని పోలీసులకు స్థల యజమాని ఫిర్యాదు చేశాడు. తాను గట్టిగా అరిచేటప్పటికీ వెళ్ళిపోతూ తన ఇంటి దస్తావేజులు సెల్ఫోన్ పర్సు తీసుకుపోయారని ఆరోపించారు. దీనిపై విచారించిన పోలీసులు గౌతమ్ రెడ్డి అతని డ్రైవర్ బండ శ్రీను కలిసి ముందస్తు పథకం ప్రకారం హత్యాయత్నానికి పాల్పడినట్లు గుర్తించారు. సాంకేతిక ఆధారాలు, సీసీ కెమెరాల ద్వారా నిందితుల వాడిన వాహనాలను గుర్తించిన పోలీసులు జగ్గయ్యపేటకు చెందిన నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారని తెలిపారు.

వైసీపీ నేత గౌతంరెడ్డిపై ఉన్న కేసుల పునర్విచారణ

వైసీపీ కి చెందిన గౌతంరెడ్డి అనే వ్యక్తిపై 2019లో దాడి కేసు నమోదైందని కమిషనర్ తెలిపారు. గౌతమ్ రెడ్డిపై హత్య కేసులతో పాటు దాదాపు 43 కేసులు నమోదై ఉన్నాయని వివరించారు. గౌతమ్ రెడ్డిపై రౌడీషీట్ నమోదైందని, అయితే అది ఎందుకు క్లోజ్ చేశారో పరిశీలిస్తున్నామన్నారు. గౌతమ్ రెడ్డిపై నమోదైన కేసులన్నింటిపై విచారణ చేస్తామని ప్రకటించారు. స్థలం విషయంలో నకిలీ దస్త్రాలతో మోసగించినట్లు ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఉమామహేశ్వర శాస్త్రి ఇచ్చిన ఫిర్యాదుపైనా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లావ్యాప్తంగా బ్లేడ్ గంజాయి బ్యాచీలపై గట్టిగా నిఘా వేశామని తెలిపారు.

# 2024-25 ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల అద్భుత పనితీరు: గతేడాదితో పోలిస్తే 11% వృద్ధి

న్యూఢిల్లీ, నవంబర్ 14ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలో, కేంద్ర ఆర్థిక-కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ మార్గదర్శకత్వంలో కొన్నేళ్లుగా - లభ్యతను పెంచడం, అత్యున్నత సేవల్ని అందించడం, దివాళా కోడ్ (ఐబీసీ) అమలు, పటిష్టమైన పాలనా వ్యవస్థను అందుబాటులోకి తేవడం, జాతీయ ఆస్తుల పునర్నిర్మాణ కంపెనీ (ఎన్ఏఆర్ సీఎల్) ఏర్పాటు, ప్రభుత్వరంగ బ్యాంకుల విలీనం తదితర చర్యలను చేపట్టారు.

కేంద్ర ఆర్థిక మంత్రి అధ్యక్షతన ప్రభుత్వ రంగ బ్యాంకుల ముఖ్య కార్యనిర్వాహకులతో జరిగిన సమీక్ష సమావేశాల్లో ప్రస్తుత సమస్యలతోపాటు కొత్తగా ఎదురవు తున్న సవాళ్లపై చర్చించారు. సంస్కరణలు, నిరంతర పర్యవేక్షణ అనేక సవాళ్లను పరిష్కరించాయి. ఆర్థిక క్రమశిక్షణ, నిరర్థక ఆస్తులను గుర్తించి పరిష్కరించడం, బాధ్యతాయుతమైన రుణ వితరణ, నిర్వహణను మెరుగుపరచడం, ఆర్థిక సమ్మిళిత కార్యక్రమాలు, సాంకేతిక పద్ధతులను అవలంబించడం కోసం వ్యవస్థాగతంగా, విధానాలపరంగా మెరుగైన చర్యలను తీసుకున్నారు. ఇవి మొత్తంగా బ్యాంకింగ్ రంగంలో సుస్థిరతకు, పటిష్టతకు కారణమయ్యాయి. ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రస్తుత పనితీరు మెరుగ్గా ప్రతిబింబించింది:మొత్తం సగటు వ్యాపారం రూ. 236.04 లక్షల కోట్లకు చేరింది (గతేడాదితో పోలిస్తే 11% వృద్ధి). అంతర్జాతీయ రుణాలు రూ.102.29 లక్షల కోట్లకు చేరి గతేడాదితో పోలిస్తే 12.9% వృద్ధి నమోదు చేయగా, డిపాజిట్లు గతేడాదితో పోలిస్తే 9.5% వృద్ధితో రూ. 133.75 లక్షల కోట్లకు చేరాయి.

ఈ ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో నిర్వహణ లాభం రూ. 1,50,023 కోట్లు కాగా (గతేడాదితో పోలిస్తే 14.4% వృద్ధి), నికర లాభం రూ. 85,520 కోట్లు (గతేడాదితో పోలిస్తే 25.6% వృద్ధి).

ఈ ఏడాది సెప్టెంబరు నాటికి స్థూల నిరర్థక ఆస్తులు 3.12%, నికర నిరర్థక ఆస్తులు 0.63% (గతేడాదితో పోలిస్తే స్థూల నిరర్థక ఆస్తులు 108 బేసిస్ పాయింట్లు, నికర నిరర్థక ఆస్తులు 34 బేసిస్ పాయింట్లు తగ్గాయి).

# 55వ ఇఫీలో గాంధీజీ శాంతి, అహింసా నేపథ్యంలో ప్రతిష్ఠాత్మక 'ఐసీఎఫ్టీ-యునెస్కో గాంధీ పతకం' కోసం పోటీ పడుతున్న 10 చిత్రాలు

న్యూఢిల్లీ, నవంబర్ 14ప్రతిష్ఠాత్మక ఐసీఎఫ్టీ-యునెస్కో గాంధీ పతకం కోసం ఎంపికైన చిత్రాల పేర్లను 55వ ఇఫీ ( భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవం) అధికారికంగా ప్రకటించింది. ఇఫీ ఈ అంతర్జాతీయ స్థాయి పురస్కారాన్ని 'ప్యారిస్ ఐసీఎఫ్టీ' (ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఫర్ ఫిల్మ్, టెలివిజన్, అండ్ ఆడియోవిజువల్ కమ్యూనికేషన్స్), యునెస్కోల సహకారంతో అందిస్తోంది. మహాత్మా గాంధీ ఆశయాలైన అహింస, సహనం, శాంతి సామరస్యాలను ప్రతిబింబించే చిత్రాలను వరించే ఈ పురస్కారం, వివిధ దేశాల, సంస్కృతుల మధ్య వారధుల నిర్మాణాన్నీ శాంతినీ ప్రోత్సహిస్తుంది.

వివిధ ప్రాంతాలూ సంస్కృతుల కథాంశాలతో నిర్మితమైన చిత్రాలైనప్పటికీ గాంధేయ సూత్రాలను బోధించే పది అత్యుత్తమ చిత్రాలను ఈ యేటి అవార్డు కోసం ఎంపిక చేశారు. అవార్డు నిమిత్తం నైతిక బలం, కళాత్మక విలువలతో కూడిన, ప్రేక్షకులు ? ముఖ్యంగా యువతను ఆకర్షిస్తూ, ఆలోచింపజేసే చిత్రాలను ప్రతిష్ఠాత్మక జ్యూరీ పరిశీలిస్తుంది. ఫిప్రెసి (ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఫిలిమ్ క్రిటిక్స్) అధ్యక్షుడు శ్రీ ఇసాబెల్ డ్యానెల్, సీఐసీటీ-ఐసీఎఫ్టీ ఉపాధ్యక్షులు సెర్జ్ మిచెల్, యునెస్కో సాంస్కృతిక విభాగం మాజీ అధినేత్రి మారియా క్రిస్టీనా ఇగ్లెసియాస్, అల్జీర్స్ అంతర్జాతీయ చలన చిత్రోత్సవ ఆర్టిస్టిక్ డైరెక్టర్ - డాక్టర్ అహ్మద్ బెజాయి, సీఐసీటీ-ఐసీఎఫ్టీ యువ విభాగ సృజనాత్మక వేదిక సభ్యుడు జూయన్ హున్ లు జ్యూరీ సభ్యులుగా వ్యవహరిస్తున్నారు.

అండ్ దెన్ వి డాన్స్ చిత్ర దర్శకుడిగా పేరు తెచ్చుకున్న స్వీడిష్ డైరెక్టర్ లివాన్ అకిన్ చిత్రం క్రాసింగ్. ఇస్తాంబుల్ ట్రాన్స్ జెండర్ల విషాద గాథలను సంవేదనాత్మకంగా తెరకెక్కించాడు. జాడ తెలియకుండా పోయిన తన అక్క కూతురు టెక్లాని వెతికేందుకు రిటైరయిన టీచర్ లియా బయలుదేరుతుంది. దర్శకుడు ఆమె అన్వేషణని సామాజిక స్థాయి, లైంగికతల లోతైన దృష్టికోణాల ద్వారా చర్చించాడు. బంధుత్వం, పరివర్తన అంశాలను హృద్యంగా చూపిన తీరు బెర్లిన్ అంతర్జాతీయ చలన చిత్రోత్సవ జ్యూరీ సభ్యుల మనసులని గెలుచుకుని క్రాసింగ్ చిత్రానికి టెడ్డీ జ్యూరీ అవార్డును కట్టబెట్టింది.

బిడ్డకు హృదయ మార్పిడి చికిత్స చేయించేందుకు అష్టకష్టాలూ పడే ఒక జంట కథను ఇరాన్ చిత్రం ఫర్ రానా చూపుతుంది. తొలి ప్రయత్నంలోనే ప్రేమ, ఎడబాటు, వైద్య రంగంలో నైతికాంశాలు వంటి బరువైన అంశాలను దర్శకుడు ఇమాన్ యెజ్డీ తెర్కెక్కించిన విధానం ప్రశంసలు దక్కించుకుంది. ఈ చిత్రం 2024 బూసాన్ అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ప్రదర్శితమయ్యింది.

హంగేరీ దర్శకుడు బలింట్ జిమ్లర్ తొలిసారిగా మెగాఫోన్ పట్టుకున్నప్పటికీ బలమైన కథా సంవిధానంతో లొకార్నో అంతర్జాతీయ చలనచిత్రోత్సవ విమర్శకుల ప్రశంసలను సంపాదించుకున్నాడు. ఎదిగే క్రమంలో సమస్యగా మారిన ఒక పిల్లవాడి దృష్టికోణం నుంచీ హంగేరీ దేశపు విద్యా వ్యవస్థ ఎదుర్కొంటున్న తీవ్రమైన సంక్షోభాన్ని లెసన్ లెర్నడ్ ప్రభావవంతంగా చూపింది. పనిలో పనిగా హంగేరీ సమాజపు తీరుతెన్నుల గురించి కెమెరా కన్ను చెప్పిన భాష్యం వీక్షకుల మనసులని గెలుచుకుంది.

ఎలిజబెత్ బెకర్ వెన్ ది వార్ వజ్ ఓవర్ స్ఫూర్తితో తీసిన మీటింగ్ విత్ పోల్ పోట్ చిత్రం, కంబోడియా దర్శకుడు రితీ పాన్ చేతిలో రూపుదిద్దుకుంది. 1978లో పోల్ పోట్ అకృత్యాలను దగ్గర నుంచీ చూసిన ముగ్గురు ఫ్రెంచి పాత్రికేయుల అనుభవాలని సినిమా రూపంలో సమర్పించిన ఈ చిత్రం. చారిత్రిక వాస్తవాలను కచ్చితత్వంతో, సంవేదనా భరితంగా చూపిందన్న పేరు దక్కించుకుంది. 2024 కేన్స్ చిత్రోత్సవంలో ప్రదర్శితమయ్యింది.

లావోస్ నేపథ్యంగా, 2024 రెయిన్ డ్యాన్స్ చిత్రోత్సవంలో ప్రదర్శించిన సాతు- ఇయర్ ఆఫ్ ది రాబిట్ సినిమా.. దర్శకుడు జోషువా ట్రిగ్ కు తొలి ప్రయత్నంలోనే పురస్కారాన్ని తెచ్చిపెట్టింది. తన తల్లి కోసం అన్వేషిస్తున్న ఒక అనాథ బాలుడి దీనగాథను చూపిన ఈ సినిమాలో బతుకు పోరాటం, స్నేహం, పోరాట పటిమ వంటి అంశాలను స్పృశించారు.

బ్రెజిల్ అమెజాన్ అడవుల నేపథ్యంలో, దక్షిణాఫ్రికా దర్శకురాలు పియా మరాయి తీసిన ట్రాన్సామజోనియాలో అడవి కూడా పాత్రధారిగా మారి ప్రేక్షకులను కట్టిపడేస్తుంది. అటవీ సంపదను తరలించుకుపోయే అక్రమ వ్యాపారుల బారి నుంచీ స్థానిక తెగలను కాపాడుకునేందుకు పోరాటం సాగించిన ప్రధాన పాత్రధారి వృత్తాంతాన్ని తెలిపే ఈ కథ, పర్యావరణ పరిరక్షణ, సామాజిక న్యాయాల మధ్య తలెత్తే సున్నితమైన అంశాలనూ సంఘర్షణలనూ పరిశీలించింది. 2024 లొకార్నో, టోరొంటో చిత్రోత్సవాల్లో ఈ చిత్రాన్ని ప్రదర్శించారు.

డానిష్ భాషా చిత్రం, అన్ సింకబుల్ (సిన్మెఫీ) లో, 1981 నిజ జీవిత 'ఆర్ఎఫ్2' విషాద ఘట్టాన్ని దర్శకుడు క్రిస్టియన్ ఆండర్సన్ థ్రిల్లర్ గా మలిచిన తీరు ప్రేక్షకుడిని విస్మయానికి గురి చేస్తుంది. సంఘటనలో తన తండ్రి పాత్ర గురించి పరిశోధిస్తున్న ప్రధాన పాత్రధారి హెన్రిక్, ఆ అన్వేషణలో ఎదుర్కొన్న వేదన, అపరాధ భావనలు, కుటుంబపరమైన అంశాలను సినిమా అద్వితీయంగా చిత్రీకరించింది.

నందితా రాయ్, శివ ప్రసాద్ ముఖర్జీల సంయుక్త దర్శకత్వంలో వచ్చిన అమార్ బాస్ ద్వారా నాటితరం సుప్రసిద్ధ నటి రాఖీ గుల్జార్ 20 ఏళ్ళ సుదీర్ఘ విరామం అనంతరం వెండి తెరపై కనిపించారు. డబ్బు లేమితో ఇబ్బందులు పడుతున్న తల్లీ కొడుకుల కథను మనసులను తడిమేలా చెప్పిన ఈ బెంగాలీ చిత్రంలో వ్యక్తిగత ఆకాంక్షలు, కుటుంబ పరమైన సంక్లిష్టతలను ప్రతిభావంతంగా చిత్రీకరించారు.

సరిహద్దు హింస నేపథ్యంలో ఈశాన్య భారతదేశంలో ఇద్దరు తల్లుల మధ్య ఏర్పడ్డ ప్రత్యేక అనుబంధాన్ని ఆర్ద్రంగా చిత్రీకరించిన జుయిఫూల్ చిత్రానికి అస్సామీ దర్శక నటుడు జాదూమోనీ దత్తా దర్శకత్వం వహించారు. జాతీయ పురస్కారాన్ని దక్కించుకున్న ఈ సినిమా, సంఘర్షణ, మానవత్వం, మాతృత్వ భావనల సామాజిక, వ్యక్తిగత కోణాలను నిశితంగా పరిశీలించింది.

తుషార్ హీరా నందానీ దర్శకత్వం వహించిన ఈ నిజ జీవిత చిత్రంలో రాజ్ కుమార్ రావు, అలయా ఎఫ్ నటించారు. దృష్టిలోపం ఉన్నప్పటికీ పట్టుదలతో ఎన్నో అడ్డంకులని దాటుకుని ప్రతిష్ఠాత్మక ఎంబిటిలో సీటు, అనంతర కాలంలో వ్యాపార రంగంలో విజయాన్నీ దక్కించుకున్న వ్యాపారవేత్త శ్రీకాంత్ బొల్లా స్ఫూర్తిదాయక విజయగాథను శ్రీకాంత్ చూపుతుంది.

46వ ఇఫీలో ప్రవేశపెట్టిన ఐసీఎఫ్టీ-యునెస్కో గాంధీ పతకం... కళాత్మక విలువలతో తీర్చిదిద్దిన సినిమాలకే కాకుండా, సమాజాన్ని పట్టిపీడిస్తున్న సమస్యలను నైతికత, మానవీయ కోణాల్లో చర్చించే సినిమాలకు ప్రాధాన్యాన్నిస్తుంది. సినిమా మాధ్యమానికున్న బలమైన పరివర్తనాత్మక శక్తిని వినియోగించుకుంటూ ప్రపంచ మానవులు ఎదుర్కొనే కష్టాలూ నష్టాలూ, పంచుకునే భావోద్వేగాల గురించి లోతుగా అర్థం చేసుకునే దిశగా ప్రోత్సాహాన్నందిస్తుంది.

ఐసీఎఫ్టీ-యునెస్కో గాంధీ పతకాన్ని కేవలం పురస్కారంగా చూడలేం. స్ఫూర్తిని రగిల్చి అవగాహన పెంచే, ఐక్యం చేసే చలన చిత్రాల సామర్థ్యాన్ని ఈ అవార్డు గుర్తించీ గౌరవిస్తుంది. గోవా చలన చిత్రోత్సవ ముగింపు వేడుకల్లో, ఇఫీ -2024 'ఐసీఎఫ్టీ-యునెస్కో గాంధీ పతక' విజేతను ప్రకటిస్తారు. పురస్కారంలో భాగంగా ప్రతిష్ఠాత్మక గాంధీ పతకంతో పాటూ విజేతకు ప్రశంసా పత్రాన్ని కూడా బహూకరిస్తారు.

# స్వర్ణగిరిలో నన్నూరి నర్సిరెడ్డి పూజలు..

నల్గొండ, నవంబర్ 14:భువనగిరి పట్టణ కేంద్రంలోని స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం టీటీడీ బోర్డు సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వర్ణగిరి క్షేత్ర నిర్మాణం అద్భుతమని, తిరుమల తిరుపతి స్థాయిలో ఉందన్నారు.

ఆలయ ధర్మకర్త మానేపల్లి రామారావ్ ఘన స్వాగతం పలికి స్వామి వారి లడ్డూ, ప్రసాదాన్ని అందజేశారు. వీరితో పాటు కుందారపు కృష్ణ చారి, ఎర్రబోయిన రమేష్, రేగు బీరప్ప, బచ్చు శ్రీనివాసు, సైదులు, నవీన్, పాండు, రాము, ధనంజయ్, తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ 3.0 దేశవ్యాప్త ప్రచారంలో భాగంగా శిబిరాలు నిర్వహణ

న్యూఢిల్లీ, నవంబర్ 14ముఖ గుర్తింపు సాంకేతికత (ఫేస్ అథెంటికేషన్ టెక్నాలజీ) ద్వారా పింఛనుదారులు 'లైఫ్ సర్టిఫికెట్' సమర్పణను క్రమబద్ధీకరించడానికి, కేంద్ర పింఛన్లు ద పింఛనుదార్ల సంక్షేమ విభాగం (డీవోపీపీడబ్ల్యూ) ఈ నెలలో దేశవ్యాప్తంగా 'డీఎల్సీ ప్రచారం 3.0'ను నిర్వహిస్తోంది. ఈ సాంకేతికతతో, ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్లలో ఆధార్-ఆధారిత గుర్తింపు ద్వారా పింఛనుదారులు తన జీవిత ధృవీకరణ పత్రాలను సమర్పించవచ్చు.

గతంలో, పింఛనుదారులు పింఛను ఇచ్చే కార్యాలయాలకు వెళ్లవలసివచ్చేది. ఇది వృద్ధులకు ఇబ్బందిగా ఉండేది. 2014లో, డీవోపీపీడబ్ల్యూ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు (జీవన్ ప్రమాణ్), ముఖ గుర్తింపు సాంకేతికతను 2021లో ప్రవేశపెట్టింది. ఈ నూతన సాంకేతికత, బయోమెట్రిక్ పరికరాల అవసరాన్ని తొలగించి ధృవీకరణ ప్రక్రియను మరింత అందుబాటులోకి తెచ్చింది.

2022లో, డీవోపీపీడబ్ల్యూ 37 ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించి 1.41 కోట్ల డీఎల్సీలను జెనరేట్ చేసింది. 2023లో ఆ ప్రచారం 100 ప్రాంతాలకు విస్తరించింది 1.47 కోట్లకు పైగా డీఎల్సీలు ఉత్పత్తి అయ్యాయి.

ఈ సంవత్సరం, ప్రచారం 3.0 (నవంబర్ 1-30 తేదీల్లో నిర్వహణ) దేశవ్యాప్తంగా 800 స్థానాల్లో జరుగుతుంది. బ్యాంకులు, ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్, పెన్షనర్స్ అసోసియేషన్లు, ఉడాయ్, కేంద్ర ఎలక్ట్రానిక్స్ ద సమాచార సాంకేతికత మంత్రిత్వ శాఖ, రక్షణ మంత్రిత్వ శాఖ, రైల్వే శాఖ, టెలీకమ్యూనికేషన్స్ విభాగం వంటివి ఈ ప్రచారంలో కీలక భాగస్వాములుగా ఉన్నాయి. డిజిటల్ సర్టిఫికెట్ సమర్పణలో పింఛనుదారులకు సాయం చేయడానికి దేశవ్యాప్తంగా వివిధ నగరాల్లో శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. సూపర్ సీనియర్ పింఛనుదారులు లేదా దివ్యాంగ పింఛనుదారుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు, అవసరమైతే ఇంటి వద్దకే వెళ్లడం వంటివి చేస్తారు. డీవోపీపీడబ్ల్యూ పర్యవేక్షణ కింద డీఎల్సీ పోర్టల్ ద్వారా సామాజిక మాధ్యమాలు ప్రచారం 3.0ను ప్రోత్సహిస్తాయి.

మారుమూల ప్రాంతాలు లేదా పరిమిత అనుసంధానత ఉన్న ప్రాంతాల్లోని పింఛనుదారులు కూడా ఈ వ్యవస్థ ద్వారా ప్రయోజనం పొందేలా చూడడమే ప్రచారం లక్ష్యం.

ఆంధ్రప్రదేశ్‌లో, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏలూరు నగరంలోని సీఆర్ఆర్ కళాశాల, సెయింట్ థెరిసా కళాశాల, అశోక్ నగర్, ఏలూరు యూబీఐ ఆర్ఆర్ పేట్, ఏలూరు యూబీఐ ఆర్ఆర్ పేట్ క్యాబ్‌లో శిబిరాలు నిర్వహిస్తోంది. ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ తన పోస్ట్‌మెన్, గ్రామీణ డాక్ సేవక్‌ల ద్వారా పింఛనుదారుల కోసం క్యాంపులు నిర్వహిస్తోంది ద ఇంటి వద్దకే వెళ్లి సేవలు అందిస్తోంది. 13 నవంబర్ 2024 బుధవారం నాడు, డీవోపీపీడబ్ల్యూ అసిస్టెంట్ డైరెక్టర్ (ఓఎల్) శ్రీమతి మంజు గుప్తా యూబీఐ, ఐపీపీబీ నిర్వహిస్తున్న శిబిరాలను సందర్శిస్తారు. లైఫ్ సర్టిఫికెట్‌లను సమర్పించేందుకు వివిధ డిజిటల్ విధానాలను ఉపయోగించడంలో పింఛనుదారులకు ఆమె సాయం చేస్తారు.

# శ్రీవారికి భారీగా బంగారు ఆభరణాలు

తిరుపతి, నవంబర్ 14:శ్రీవారి నామాల్లో ఎంతో విశేషంగా వైజయంతి మాల గోవింద గోవిందా అని పిలుస్తాం. అలాంటి వైజయంతి మాలను ప్రత్యేకంగా తయారు చేయించి స్వామి వారికి గురువారం సమర్పించారు దత్త తేజస్వి, మొత్తం నాలుగు వైజయంతి హారాలను తయారు చేయించారు. తిరుమలలో ఉత్సవమూర్తిగా పూజలు అందుకుంటున్న శ్రీ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామి వారి ఉత్సవ మూర్తులకు మూడు హారాలు గురువారం తిరుమలలో సమర్పించారు.

నాలుగు హారాల విలువ దాదాపు రూ.2కోట్ల పైగా ఉంటుందని తేజస్వి తెలిపారు. ద్వాపర యుగంలో శ్రీకృష్ణ అవతారంలో స్వామి వారు అత్యంత ఇష్టంగా వైజయంతి మాలను ధరించారని తెలిపారు. తిరుమలలో ఉత్సవమూర్తి అయినా మలయప్ప స్వామి వారికి వైజయంతి మాల లేదని టీటీడీ వద్ద నిర్ధారణ తీసుకొని? ప్రత్యేకంగా తెప్పించిన నీలం, వజ్రం, వైడూర్యం, పెంపు, స్వచ్ఛమైన బంగారంతో వైజయంతి మాల తయారు చేయించినట్లు తెలిపారు. శ్రీ పద్మావతి అమ్మవారికి రేపు ఉదయం ఈ వైజయంతీ మాలను సమర్పించనున్నారు. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు చేతుల మీదుగా శ్రీవారికి విరాళం అందించారు తేజస్వి.

# ఎన్నికల హామీలు అమలు చేసేది ఎప్పుడు.. దేవినేని అవినాష్

-ఆరు నెలలుగా ఎక్కడ సమస్యలు అక్కడే
-శంకుస్థాపనలకే పరిమితం కావడం దారుణం
-స్మార్ట్ మీటర్ల పేరుతో మరో డ్రామా
-ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించండి
-ప్రజల పక్షాన నిరంతర పోరాటం

అమరావతి, నవంబర్ 14:కొత్త ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడిచినప్పటికీ ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, కేవలం శంకుస్థాపనలకే పరిమితమైతే సమస్యలు ఎవరు తీరుస్తారంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు, తూర్పు నియోజకవర్గ ఇన్చార్జ్ దేవినేని అవినాష్ ప్రశ్నించారు. తమ ప్రభుత్వ హయాంలో స్మార్ట్ వ్యవస్థీకరించి, ఇప్పుడు వాటిని మళ్లీ అమల్లోకి తెచ్చే ప్రయత్నం జరుగుతోందన్నారు. అపరిష్కృతంగా ఉన్న ఇళ్ల పట్టాల సమస్యతో పాటు అన్ని సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ప్రజల తరఫున నిరంతరం పోరాటం చేస్తామని హెచ్చరించారు.

గుణదలలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో విజయవాడలో కానీ తూర్పు నియోజకవర్గంలో కానీ కూటమి నేతలు ఇచ్చిన ఏ హామీ అమలు కాలేదన్నారు. వైసీపీ హయాంలో కార్పొరేషన్ లో సెంక్షన్ అయిన పనులు వద్ద శంకుస్థాపనలు చేస్తూ కూటమి నేతలు కాలక్షేపం చేస్తున్నారని ఆరోపించారు. ఇది శంకుస్థాపనల ప్రభుత్వమే కాని ప్రజలకు మంచి చేసే ప్రభుత్వం కాదన్నారు. వైసిపి హయాంలో ప్రారంభించి చివరి దశలో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

స్మార్ట్ మీటర్ల పేరుతో మరో డ్రామాకు తెరలేపారని, వైసీపీ ప్రభుత్వంపై, జగన్ పై కూటమి నేతలు నిందలు వేశారని, దానికి ఇప్పుడు ఏ సమాధానం చెబుతారని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ పథకాలు పేరుతో ప్రచారం చేసుకోని అధికారంలోకి వచ్చారని, ఆ పథకాలు ఇప్పుడు ఎక్కడ ఉన్నాయో చెప్పాలన్నారు. మీకు చేతనైతే ఇచ్చిన హామీలు నెరవేర్చి నిజాయితీ నిరూపించుకోవాలని హితవు పలికారు.

లయోలా కాలేజీ వాకర్స్ కు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పెద్దపెద్ద హామీలు ఇచ్చారని, వాళ్లని రెచ్చగొట్టి ఇప్పుడు కేసుల్లో ఇరికించే ప్రయత్నం జరుగుతోందన్నారు. లయోలా కాలేజ్ యాజమాన్యానికి వాకర్స్ ని అనుమతించాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వి.ఎమ్.సి ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ, మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ళ చెల్లారావు, కార్పొరేటర్లు అంబడిపూడి నిర్మలా కుమారి, వియ్యపు ఆమర్నాథ్, తంగిరాల రామిరెడ్డి, తాటిపార్తి కొండారెడ్డి పాల్గొన్నారు.

# ఈ నెల 21, 22 తేదీల్లో భారత రాష్ట్రపతి నగరంలో పర్యటన

## ఏర్పాట్ల పై సమీక్షించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

హైదరాబాద్, నవంబర్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ): ); :: ఈ నెల 21, 22 తేదీల్లో భారత రాష్ట్రపతి రెండు రోజులపాటు నగరంలో పర్యటించనున్న నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించేందుకు మాన్యువల్ ప్రకారం తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. బ్లూ బుక్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను ఆమె ఆదేశించారు. పోలీసు శాఖ తగిన భద్రతా ఏర్పాట్లు, సరైన ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని అన్నారు. అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో పాటు అన్ని వేదికల వద్ద తగిన అగ్నిమాపక ఏర్పాట్లు, ఫైర్ టెండర్లను ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. వైద్యారోగ్యశాఖ సహాయక సిబ్బందితోపాటు అర్హులైన వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రాష్ట్రపతి బస చేసే ప్రదేశం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఓంజఆ శాఖను ఆదేశించారు. అన్ని వేదికల వద్ద అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖ ను ఆదేశించారు. డీజీపీజితేందర్,హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా, ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, డీజీ అగ్నిమాపక శాఖ డీజీ నాగిరెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ బీ వెంకటేశం, ప్రొటోకాల్ డైరెక్టర్ వెంకట్‌రావు, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హరీశ్, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# భూములు ఇవ్వబోమని రైతులు అంటుంటే... మొండిగా వ్యవరిస్తున్నది మీరే

## ఏక్కడ ఆందోళన జరుగుతున్నా మా పార్టీ కుట్రేనా లగచర్ల దాడితో మా నేతకు, పార్టీకి ఏం సంబంధం రేవంత్ పాలన అంతానికి ఇక కౌంట్ డౌన్ ప్రారంభం చర్లపల్లి జైలు వద్ద మీడియాతో హరీశ్ రావు



హైదరాబాద్, నవంబర్ 14:రాష్ట్రంలో ఏం జరిగినా బీఆర్ఎస్ కుట్ర ఉందని ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లా లగచర్లలో కలెక్టర్, అధికారులపై దాడి కుట్ర కేసులో అరెస్టై నిన్న చర్లపల్లి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న కొడంగల్ బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని చర్లపల్లి జైలులో నేడు ములాఖత్ సమయంలో హరీశ్ బృందం భేటి అయ్యింది.. పార్టీ అన్ని విధాల అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని పట్నంకు భరోసా ఇచ్చారు.

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, మీరు చేసే అక్రమాలకు చిడతలు వాయించాల్న అంటూ సీఎం రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. రేవంత్ వగ ప్రతీకారంతో పట్నంను కుట్రపూరితంగా నరేందర్‌రెడ్డిని అరెస్ట్ చేయించారని ఆరోపించారు. కొడంగల్ నుంచే ప్రజాపాలన మీద తిరుగుబాటు మొదలైందని.. ఈ అరెస్ట్ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. మీకు ఓటేస్తే మేలు జరుగుతుందనుకుంటే పాపానికి.. లగచర్ల గ్రామం భూములను గుంజుకోవడమే మీరు చేసే మేలా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు అబద్దాలు మాట్లాడుతున్నారన్నారు.

ఎక్కడ ఏం జరిగినా బీఆర్ఎస్‌పై పెడుతున్నారన్నారు. నిరుద్యోగులు, రైతులు, పోలీసులు స్వచ్ఛందంగా ధర్నా చేస్తే అది బీఆర్ఎస్ చేయించిందని రేవంత్ అంటున్నారని.. రేవంత్ సొంత నియోజకవర్గంలో తమ భూముల కోసం గిరిజనులు పోరాటం చేస్తే అది కూడా బీఆర్ఎస్ చేసిందనే అంటున్నారన్నారు. ప్రజలకు అన్యాయం జరిగితే పోరాడడం ప్రతిపక్షాలుగా మా బాధ్యత అన్నారు. మమ్మల్ని అక్రమంగా కేసులు పెట్టాలనుకుంటున్నావేమో .. మాపై కోపం ఉంటే మమ్మల్ని అరెస్ట్ చేయండి.. కానీ అమాయక గిరిజన రైతులపై కేసులెలా పెడతారని సీఎంని ప్రశ్నించారు. వెంటనే గిరిజన రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా .. ప్రజాస్వామ్యమెక్కడుంది అంటూ నిలదీశారు.

మల్లన్నసాగర్‌లో రేవంత్ రెండురోజులు నిరసన చేస్తే మేం అడ్డుకున్నమా.. అని ప్రశ్నించారు. అర్ధరాత్రి మహిళల చాతిమీద కాళ్లు పెట్టి అరెస్టులు చేయడం సరికాదన్నారు. ఈ ప్రజల తిరుగుబాటు ఆగదని.. రేవంత్‌ని గద్దె దించే దాకా నిద్రపోమన్నారు. తమ ప్రభుత్వంలో 14వేల ఎకరాలు ఫార్మాసిటీ కోసం సేకరించామని.. అక్కడెందుకు ఫార్మాసిటీ కట్టరని ప్రశ్నించారు. ఇందిరమ్మ ముసుగులో దళితుల, గిరిజనుల భూములు గుంజుకుంటున్నారని.. ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన ఇప్పుడు కనిపిస్తోందన్నారు. రైతుల భూములు గుంజుకోవడమే ఇందిరమ్మ పాలన అని నిలదీశారు. రేవంత్ పాలన అదానీ, తమ్ముళ్లు, అల్లుళ్ల కోసమేనని తేల్చి చెప్పారు.. రైతుల భూములను కాపాడేందుకు బీఆర్ఎస్ పార్టీ దళిత, గిరిజనుల పక్షాన నిలబడుతుందని స్పష్టం చేశారు.

ఇక నరేందర్ రెడ్డికి ఈ కేసుతో ఏ సంబంధం లేదన్నారు. రిమాండ్ రిపోర్ట్‌లో ఏముందో తెలియదని.. మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచడానికి ఒక్క నిముషం ముందు ఒత్తిడి చేసి నరేందర్‌రెడ్డితో సంతకం చేయించారని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి బడాబాబులపై ప్రేమ ఉందన్నారు. నరేందర్‌రెడ్డి ధైర్యంగా ఉన్నారని.. ఆయనకు బీఆర్ఎస్ అండగా నిలుస్తుందన్నారు. ధర్మమే గెలుస్తుందని.. న్యాయస్థానంలో తమకు న్యాయం జరుగుతుందన్నారు. ఆయన నిర్దోషిగా బయటకు వస్తారన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ప్రజా వ్యతిరేకత కొడంగల్ నుండే ప్రారంభమయ్యిందన్నారు. ఉద్యమాలు, కేసులు బీఆర్ఎస్ పార్టీకి కొత్త కాదన్నారు. అన్యాయంగా పేద ప్రజల భూములు లాక్కోవాలని చూస్తున్నారని విమర్శించారు. అక్రమంగా నరేందర్ రెడ్డిని అరెస్టు చేసినా, అక్రమ కేసులు పెట్టినా ప్రజల త

# ఇందిరమ్మ ఇండ్లు అంటే ఇందిరమ్మ రాజ్యం

## అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చే కార్యక్రమం ప్రారంభించాం

## అభివృద్ధి,సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్ళు

## రాష్ట్రంలో పండిన చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తాం

**-మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

హైదరాబాద్ నవంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఇందిరమ్మ ఇండ్లు అంటే ఇందిరమ్మ రాజ్యం అని,అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చే కార్యక్రమం ప్రారంభించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ ధరణి చట్టం తో భూములు ఉన్న అసములు అనేక ఇబ్బందులు పడ్డామని వారు చెప్పారు. అత్యధికంగా ఇండ్లకు సంబంధించిన అర్జీలు వచ్చాయని తెలిపారు..ఃఖీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నమూనా చూపి ఎన్నికల్లో గెలిచారు. తప్ప కట్టించలేదు24లక్షల ఇండ్లను పేదలకు ఇస్తామని చెప్పాం.. ఇస్తాం..4వందల చదరపు అడుగుల ఇల్లు కట్టుకోవాలి.మొదటి విడతలో స్థలం ఉన్నవారికి నిర్మాణం కోసం ప్రభుత్వం డబ్బు ఇస్తుంది.గ్రామ సభలు నిర్వహించి లబ్దిదారులను ఎంపిక చేయడం జరుగుతుంది.విడతల వారీగా 5 లక్షల రూపాయలను ఇండ్ల నిర్మాణానికి ఇస్తాం.ఇంటికి మహిళ యజమాని పేరిట ఇవ్వాలనేది మా లక్ష్యం.అసెంబ్లీ సాక్షిగా దేశంలోనే రోల్ మోడల్ గా ఉండే కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం తీసుకువస్తామన్నారు.ధరణిని విదేశీ సంస్థలు తాకట్టు పెట్టారు.దానిని నెల కిందట విడిపించాం.త్వరలో ఉద్యోగాల నియామకాలకు ఇచ్చిన మాట ప్రకారం భర్తీ చేస్తాం.2లక్షల రైతు రుణమాఫీ ఇంకా చేయాల్సి ఉంది.. ఇందిరమ్మ రాజ్యంలో తొండిఆట ఆడం.మిగిలిన అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తాం.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇబ్బందుల్లో ఉన్న మాట వాస్తవం. అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్ళు.రాష్ట్రంలో పండిన చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తాం.ఃఖీ హాయంలో రైతులను జైల్లో వేసింది మరిచిపోయి.. రైతుల వద్దకు వచ్చి.. ధర్నాలు,నిరాహార దీక్షలు పోరాటాలు అవసరం లేదు.లగా చర్ల ఇష్యూ లో కాస్త ఓపిక పడితే ఒక్కొక్కటిగా బయటకి వస్తాయి.ప్రతిపక్షం మాదిరి తొందర అవసరం లేదు.

# మనిషికి చేసే సేవయే, దేవునికి చేసే సేవ-

**- అదే శ్రీరామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వర్తించే "నారాయణ సేవ"**

హన్మకొండ నవంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );నారాయణ సేవ అంటే ఆకలితో అలమటించేవారికి భక్తితో, వినయంతో అన్నం పెట్టడం, చలితో బాధపడేవారికి బట్టలు, చద్దర్లు ఇవ్వడం, ఎండవేడికి తట్టుకోలేనివారికి, చెప్పులు-గొడుగులు ఇవ్వడం, నీటితో దాహం తీర్చడం. అలాంటి వారిని గుర్తించి వారిచెంతకు వెళ్లి సేవలు చేయడం భగవత్సేవగా భావించి ఈ రోజు కార్తీక మాసం ద్వాదశి శుభదినాన హనుమకొండ శ్రీరామకృష్ణ సేవా సమితి నారాయణ సేవా కార్యక్రమం నిర్వహించింది. సేవా సమితి ధర్మకర్తలు చిదర అంజనీ దేవి, పడిదల అనిత ఆర్థిక సహకారంతో ఈరోజు బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ తదితర ప్రదేశాల్లో నారాయణులను గుర్తించి ఆకలిని తీర్చడం, చలిని తట్టుకునే చద్దర్ల పంపిణీతో అత్యవసర సేవలందించడం జరిగింది. నేటి నారాయణ సేవలో సేవా సమితి సభ్యులు కేవీ రావు, గోరంటల స్వరూప, బోయినపల్లి పార్వతి, లక్ష్మీ రావు, చిర్ర సరోజన, ఆటో రమేష్ పాల్గొనడం అభినందనీయమని, ఇతరత్రా ప్రదేశాల్లో కూడా శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో "నారాయణ సేవ" అత్యుత్తమ సేవలను కొనసాగిస్తామని సేవా సమితి అధ్యక్షులు కటంగూరు సత్యనారాయణ రెడ్డి తెలియజేశారు.

# బిజెపి,బిఆర్ఎస్ ఒక్కటే...కొడంగల్ ఘటనపై బిజెపి వ్యాఖ్యలు అర్థరహితం

## - బిఆర్ఎస్ నాయకుల విమర్శలకు బిజెపి మద్దతు ఇవ్వడం సిగ్గుచేటు

## - భువనగిరి పార్లమెంటు సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

న్యూ ఢిల్లీ నవంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటే..కొడంగల్ ఘటనపై బిజెపి వ్యాఖ్యలు అర్థరహితమని,కొడంగల్ ఘటనపై బిఆర్ఎస్ నాయకుల విమర్శలకు బిజెపి మద్దతు ఇవ్వడం సిగ్గుచేటని భువనగిరి పార్లమెంటు సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. బుదవారం ఢిల్లీ లోని తెలంగాణ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ గత పది ఏండ్ల పాలన అంటే చీకటి జీవోలు, సెక్రటేరియట్ లో మంత్రులు ఉండరు,ముఖ్యమంత్రి ఉండరు.ప్రగతి భవన్ లో ఎవరు ఉండరు.గత పది సంవత్సరాలు అరాచక పాలన ప్రతిపక్షాలు అసెంబ్లీకి వస్తారంటే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు పెట్టి కూడా చర్చిద్దాంజిల్లా మెజిస్ట్రేట్ పై భౌతికదాడులకు పాల్పడటం అప్రజాస్వామికమని అన్నారు. ప్రతిపక్షపార్టీలు ఖండించకపోగా ఘటనకు కాంగ్రెస్ పార్టీ కారణమని చెప్పడం అర్థరహితమన్నారు.కలెక్టర్ పై రైతుల దాడి కాదని బిఆర్ఎస్ నాయకుల దాడే అని ఋజువైనా బిజెపి ఏమీ జరగలేదని అనడం మరి విచిత్రంగా ఉందని అన్నారు.. బిజెపి,బిఆర్ఎస్ లోపాయకారి ఒప్పందానికి నిదర్శనంగా మహారాష్ట్ర ఎన్నికలలో మద్దతు ఇవ్వడమే అని అన్నారు.మహారాష్ట్ర లో బిజెపి కి బిఆర్ఎస్ మద్దతు ఇవ్వడం చూస్తే ఎన్ని సీట్లు వస్తాయో తెలుస్తుం దన్నారు. కేంద్రప్రభుత్వ సర్వీసు అయిన జిల్లా కలెక్టర్ పై జరిగిన దాడి పట్ల కేంద్రం లో అధికారంలో ఉన్న బిజెపి నాయకులే ఏమి కాలేదని బాధ్యతారహితంగా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.అమృత్ పథకంలో అవినీతి అని కేటిఆర్ కేంద్ర పెద్దలతో మంతనాలు సాగించడాన్ని ప్రజలు గమనిస్తున్నారని బిజెపి, బిఆర్ఎస్ ఒకేకోవలోకి చెందినవని అన్నారు. కొడంగల్ లో జరిగిన ఘటనను బిజెపి పార్టీ ఏమి జరిగనట్లుగా ఈ రోజు మాట్లాడడం చూస్తుంటే బిజెపికి బీఆర్ఎస్ కి ఏదో జరుగుతున్నట్లుగా తెలుస్తుందిమహారాష్ట్ర ఎన్నికలో టిఆర్ఎస్ పార్టీ ఓపెన్ గా బిజెపికి సపోర్ట్ చేస్తుందితెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పథకాలు అమలు కాలేదని బిఆర్ఎస్ చెప్పుకుంటుందికానీ మహారాష్ట్రలో బిజెపికి బీఆర్ఎస్ పార్టీ సపోర్ట్ చేస్తుంది కొడంగల్ లో బి ఆర్ ఎస్ నాయకులు కలెక్టర్పై దాడికి ప్రయత్నం చేస్తే మేము వాస్తవాలను ప్రజలకు చెప్పే ప్రయత్నం చేస్తుంటే బిజెపి ముఖ్య నాయకులు ఆ ఘటనను తప్పు పడుతు ఏమి జరగలేదని కాంగ్రెస్ పార్టీ ఈ వ్యవహారాన్ని ప్రొజెక్ట్ చేస్తుందని అంటున్నారు. తెలంగాణలో బిఆర్ఎస్, బిజెపి పార్టీకి 8 సీట్లను ఇక్కడ ప్రాంత ప్రజలిచ్చారు. ఇప్పుడు మహారాష్ట్రలో బిజెపికి బిఆర్ఎస్ సపోర్ట్ చేస్తున్నదిఢిల్లీ లో అమృత్ పథకానికి సంబంధించిన అంశాన్ని అడ్డం పెట్టుకొని మాట్లాడుతుడు,కేటీఆర్ తను కేవలం బిజెపి పెద్దలతో మంతనాలు చేయడానికి ఇక్కడికి వచ్చారని తెలంగాణ ప్రజలనుకుంటున్నరు, నిన్న ఐఏఎస్ ఆఫీసర్ పై జరిగిన దాడిని సెంట్రల్ లో గవర్నమెంట్లో ఉన్న బిజెపి పార్టీ కూడా బాధ్యత లేకుండా మాట్లాడం చాలా విడ్డూరంగా ఉందని,తెలంగాణ ప్రజల అర్థం చేసుకోవాలి బిజెపి బీఆరెస్ ఒకటే సృజన్ అనే వ్యక్తి రేవంత్ రెడ్డి బామ్మర్ది కాదు కల్వకుంట్ల కన్నారావు కి,కేటీఆర్ కి ఎంత దూరం ఉందో సృజన్ అనే వ్యక్తికి రేవంత్ రెడ్డి కి అంతే దూరం ఉంది షోద అనే కంపెనీ డైరెక్టర్ దీప్తి గారు పాలేరు ఎమ్మెల్యే కూతురు కేటీఆర్ గారు ఎప్పుడు వాస్తవాలు మాట్లాడాలి, ప్రభుత్వం పై బురద చల్లడమే కాదు ఒక జిల్లా కలెక్టర్ పైన దాడి జరిగితే కేటీఆర్ గొప్పగా చెప్పుకుంటుండు, మేము పదేళ్లు పాలనలో ఉన్నాం ఎప్పుడైనా గిట్లాటి సంఘటన లు జరిగాయా అని అప్పుడు ప్రతిపక్షం లో ఉన్నది కాంగ్రెస్ పార్టీ లాగా మేము చేయలేదు కొడంగల్ అభివృద్ధి జరుగుతుందని అక్కసు తోని కుట్ర పన్ని రైతుల ముసుగులో టి ఆర్ఎస్ నాయకులు కలెక్టర్ పై దాడి చేశారు సంక్షేమ పథకాలను ఒకదాని తర్వాత ఒకటి అమలు చేసుకుంటూ వస్తున్నాం బీజేపీ, బిఆర్ఎస్ తెలంగాణ ప్రజలను తప్పుతోవా పట్టిస్తున్నారు మాలాగా మేము చీకటి టెండర్ లు వేయలేదు తెలంగాణ ప్రజలకు వస్తావాలు తెలియయాలి ప్రభుత్వం మీద బురద చల్లడమే కాదు, కేటీఆర్... వాస్తవాలు కూడా మాట్లాడాలన్నారు.

# అన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో పెన్షనర్లకు నగదు రైతు వైద్యాన్నిఅందించాలి

## - టీఎస్ జిఆర్ఈఏ రాష్ట్ర కార్యవర్గం వర్గం డిమాండ్

హైదరాబాద్ నవంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );అన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో పెన్షనర్లకు నగదు రైతు వైద్యాన్నిఅందించాలి వెంటనే అమలు చేయాలి టీఎస్ జిఆర్ఈఏ రాష్ట్ర కార్యవర్గం వర్గం డిమాండ్ చేసింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం బుధవారం బడి చౌడిలోని రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బి విశ్వనాథం అధ్యక్షతన జరిగినది. రాష్ట్ర సెక్రటరీ జనరల్ .చంద్రశేఖర్ గత కార్యవర్గ సమావేశం నిర్ణయాలను సమావేశంలో సభ్యులకు వివరించారు .అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎజెండా అంశాలపై సుదీర్ఘంగా చర్చించి పలు తీర్మానాలు చేశారు. పెన్షనర్ల తీవ్రమైన అనారోగ్య సమస్యలతో నిత్యం సతమతమవుతున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పెన్షన్లు అందరికీ అన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో నగదురైత వైద్య వైద్యం అందించడానికి సత్వరమే నిర్ణయం తీసుకొని అమలు చేయడానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. నగదు రైత వైద్యం అందించడంలో తగు చర్యలు . గైకొనున్నట్లయితే గత కార్యవర్గ సమావేశంలో నిర్ణయం మేరకు డిసెంబర్ 20న హైదరాబాదులోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద వేదాద్రి మంది పెన్షనర్లతో నిరసన దీక్షను నిర్వహించాలని నేటి కార్యవర్గ సమావేశం తీర్మానించినట్లు రాష్ట్ర సెక్రటరీ జనరల్ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి , ఆరోగ్యశాఖ మంత్రి మరియు మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు ఈ విషయంలో వెంటనే స్పందించి వయోవృద్ధులైన పెన్షనర్లకు నగదురహిత వైద్యం అందించడం తమ సామాజిక బాధ్యతగా భావించి రాష్ట్రంలోని పెన్షనర్లందరికీ నగదు రహిత వైద్యాన్ని అందించుటకు వెంటనే చర్యలు చేపట్టి పెన్షనర్లకు న్యాయం చేయాలని సమావేశం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

# పిల్లలకు డయాబెటిస్ ముప్పు!...జాగ్రత్తలు

(నేడు ప్రపంచ మధుమేహ దినోత్సవం)

హైదరాబాద్ నవంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: డయాబెటిస్ అనేది పెద్దల్లో మాత్రమే కాదు పిల్లల్లో కూడా వచ్చే వ్యాధి. డయాబెటిస్ నిర్ధారణ చేయడం అంతా సులభకరమైనది కాదు తరమైనది కాదు. పిల్లలకు వచ్చే ఇతర వ్యాధుల మాదిరిగానే డయాబెటిస్ ముప్పు పొంచి ఉంటుందన్న సంగతి మరవకూడదు.

**డయాబెటిస్ అంటే ఏమిటి:**

డయాబెటిస్ అనేది బ్లడ్ షుగర్ (గ్లూకోజ్) నిల్వలు పెరిగిపోవడమే. తీసుకున్న ఆహారము జీర్ణం అవ్వడానికి చక్కెర నిల్వలు ఉపయోగపడతాయి. శక్తి సమకూరుతుంది. డయాబెటిస్ ఉన్నవారికి ఈ గ్లూకోజ్ అంత త్వరగా కణాలకు చేరదు. ఇన్సులిన్ సమస్య ఉన్న కారణంగా వారికి ఈ గ్లూకోజ్ ఏ మాత్రమూ ఉపయోగపడదు. అటువంటి వారికి ఇన్సులిన్ ఇస్తే కానీ కణాలు ఈ గ్లూకోజ్ ను వినియోగించుకోలేదు అని కొడంగల్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లిల్లీ మేరి అన్నారు.

పాంక్రియాస్ లో ఉన్న కణాలు ఇన్సులిన్ ఉత్పత్తి కాకుండా అడ్డుకుంటుంది. కణాల నాశనం వల్ల ఇన్సులిన్ ఉత్పత్తి బాగా తగ్గేట్లు చేస్తుంది.

ఇన్సులిన్ ను శరీరం సరిగ్గా వినియోగించుకోలేకపోతుంది . కాబట్టి గ్లూకోజ్ అనేది సంగ్రహించలేకపోతుంది. బాల్యంలో మధుమేహం అనేది పిల్లల్లో అనుకోకుండా వచ్చే ప్రమాదమని చెప్పొచ్చు. టైప్ వన్ డయాబెటిస్ అనేది ఏ వయసులోనైనా రావచ్చు. పిల్లలలో ఈ రకం డయాబెటిస్ ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. టీనేజ్ లో ఉన్న పిల్లలతో పాటు యువతలో ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉంది అని కొడంగల్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లిల్లీ మేరి అన్నారు.

**లక్షణాలు :**

బాగా దాహం వేస్తుంది. మూత్ర విసర్జన ఎక్కువవుతుంది. ఆకలి బాగా వేస్తుంది. బరువు తగ్గిపోతుంటారు. మసక మసకగా కనిపిస్తుంది. అలసిపోయినట్టు ఉంటుంది. వికారము, చర్మము దురద, పొడిబారి పోవడం, జననాంగాల వద్ద ఇన్ఫెక్షన్ వస్తుంది. శ్వాస తీసుకోవటంలో ఇబ్బందులు ఏర్పడతాయి అని కొడంగల్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లిల్లీ మేరి అన్నారు.

**నిర్ధారణ పరీక్షలు :**

డాక్టర్లు 3 పరీక్షలకు సిఫార్సు చేస్తారు. డయాబెటిస్ ఉన్న పెద్దలతో పాటు పిల్లలకు కూడా ఈ పరీక్షలు తప్పనిసరి అయింది.

హెచ్ బి ఏ వన్ పరీక్ష, పరగడుపున ప్లాస్మా గ్లూకోజ్ పరీక్ష, ఓరల్ గ్లూకోజ్ టాలరెన్స్ పరీక్ష. ఈ పరీక్షలు చేసిన తర్వాత బ్లడ్ గ్లూకోజ్ నిల్వలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. సాధారణ మెటబాలిజం ఉందా? ముందస్తు డయాబెటిస్ ఉందా.. లేదా డయాబెటిస్ ఉందా అనే విషయాలు తెలుస్తాయి . పిల్లలలో టైప్ వన్ డయాబెటిస్, టైప్ టు డయాబెటిస్ ఉంటే మాత్రం చికిత్స వేరుగా ఉంటుంది.

**అవగాహన :**

డయాబెటిస్ అనేది అనేక ఆరోగ్య సమస్యలు స్వాగతం పలుకుతుంది. సమస్యలకు సరైన చికిత్స, జీవనశైలి మార్పుల వల్ల డయాబెటిస్ నివారణకు అవకాశం ఉంది.

డయాబెటిస్ ఉన్నవారికి హైపర్ టెన్షన్, రెటినోపతి, నెఫ్రోపతి, న్యూరోపతి సమస్యలు కూడా ఉంటాయి. బ్లడ్ గ్లూకోజ్ ఎక్కువగా ఉన్నవారికి తీవ్ర ప్రభావం ఉంటుంది అని కొడంగల్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లిల్లీ మేరి అన్నారు.

**పిల్లల్లో యాజమాన్య పద్ధతులు :**

డయాబెటిస్ యాజమాన్య పద్ధతులు పాటిస్తే నష్టం జరగకుండా జాగ్రత్త పడవచ్చు. బ్లడ్ గ్లూకోజ్ పర్యవేక్షణ, ఇన్సులిన్ తీసుకోవడం, రక్తంలో చక్కెర నిల్వలు ఎక్కువగా లేదా తక్కువ కాకుండా చూడాల్సిన అవసరం ఉంది. పౌష్టికాహార చికిత్స, శారీరక శ్రమ ద్వారా పిల్లలలో డయాబెటిస్ రాకుండా అడ్డుకోవచ్చు.

**బ్లడ్ గ్లూకోజ్ పరీక్ష :**

బ్లడ్ గ్లూకోజ్ పరీక్ష పర్యవేక్షణ వల్ల డయాబెటిస్ ఉన్న వ్యక్తికి ఎంత గ్లూకోజ్ ఉందో తెలిసిపోతుంది. పిల్లల వైద్య సంరక్షకులు పిల్లలలో ఎంత గ్లూకోజ్ అవసరం ఉందో తెలియజేస్తారు. ఆ ప్రకారం వెళితే గాని పిల్లలలో ఎప్పుడెప్పుడు బ్లడ్ గ్లూకోజ్ పర్యవేక్షణ చేయాలో తెలియదు. గ్లూకోజ్ నిల్వలు ఏ స్థాయిలో ఉందో తెలుసుకోవచ్చు. బ్లడ్ గ్లూకోజ్ మానిటర్ ద్వారా ఈ పరీక్షలు చేయవచ్చు. దీన్ని గ్లూకోమీటర్ అని కూడా అంటారు. పిల్లల వైద్య నిపుణుల చేత ఈ పరీక్షలు చేయించడం ఉత్తమం.

**ఇన్సులిన్ డెలివరీ సిస్టం :**

వివిధ రకాల పరికరాల ద్వారా ఇన్సులిన్ ఇవ్వచ్చు. ఈ ఇన్సులిన్ శరీరంలో చేరడానికి వేరువేరు పద్ధతులున్నాయి. ఇన్సులిన్ పంప్స్ ఉన్నాయి.

ఇది చాలా ఉపయోగకరం. పిల్లలకు ఏ పరికరం ఉపయోగించాలో పిల్లల వైద్య నిపుణుల ను అడిగి తెలుసుకోవాలి. స్టాండర్డ్ నీడిల్ సిరంజి, చిన్న నీడిల్ సిరంజిద్ ద్వారా ఇన్సులిన్శరీరంలోకి ఎక్కిస్తారు.

**పౌష్టికాహారము :**

పిల్లలలో డయాబెటిస్ ఉంటే మాత్రం పౌష్టికాహారము చాలా అవసరం. డయాబెటిస్ యాజమాన్య పద్ధతుల ద్వారా దీనిని అరికట్టవచ్చు.

## కార్బోహైడ్రేట్స్ :

45 నుంచి 60 శాతం కార్బోహైడ్రేట్స్ నుంచే క్యాలరీలు వస్తాయి. మనం తినే ఆహారంలో కార్బోహైడ్రేట్స్ ఉన్నప్పుడు మాత్రం ఈ క్యాలరీలు సమకూరుతాయి. డైటరీ కార్బోహైడ్రేట్స్ 100% వరకు బ్లడ్ షుగర్ అవుతుంది. శరీరానికి ఇదే ప్రధాన శక్తి అని చెప్పవచ్చు. ధాన్యాలు సరైన ఎంపిక అని చెప్పొచ్చు.

**ప్రోటీన్లు :**

10 నుంచి 20 శాతం వరకు క్యాలరీలు ప్రోటీన్ నుంచి సమకూరుతాయి. 50% డైటరీ పోటీ బ్లడ్ షుగర్ తయారు చేస్తుంది. డైటరీ ప్రోటీన్ల వల్ల శరీర కణజాల ఉత్పత్తికి దోహదపడుతుంది. శరీర ఎదుగుదలకు ప్రోటీన్ కీలక పాత్ర పోషిస్తుంది. హార్మోన్ల వృద్ధికి ఇది చాలా ముఖ్యం. ఎంజైములు, యాంటీ బాడీస్ కూడా ప్రోటీన్ల పాత్ర ఉంటుంది.

## శారీరక శ్రమ :

వ్యాయామం అనేది చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పిల్లలకు మంచి జీవనశైలి వల్లే డయాబెటిస్ ను అధిగమించవచ్చు. ఇది సాధ్యమవుతుంది. టైపు వన్ డయాబెటిస్ కోసం శారీరక శ్రమ చాలా అవసరం. ప్రతిరోజు 60 నిమిషాల పాటు వ్యాయామం చేయాలి. వ్యాయామం చేసిన తర్వాత బ్లడ్ గ్లూకోజ్ ను పర్యవేక్షించాలి. వ్యాయామం చేయకముందు తక్కువగా బ్లడ్ షుగర్ ఉన్నట్లయితే 15 గ్రాముల కార్బోహైడ్రేట్స్ ఇవ్వాలి. వ్యాయామం ఎక్కువగా చేసినట్లయితే అప్పుడు కూడా బ్లడ్ షుగర్ పర్యవేక్షించాలి. వ్యాయామం చేసిన తర్వాత బ్లడ్ షుగర్ ఏ స్థాయిలో ఉందో తెలుసుకోవాలి. కార్బోహైడ్రేట్స్ అవసరం ఉందా? లేదా అనేది తెలుసుకోవచ్చు. ఇన్సులిన్ డోస్ సర్దుబాటు కూడా చేసుకోవచ్చు.

**ఫ్యాట్ :**

తక్కువలో తక్కువ ముప్పై శాతం కేలరీలు ఫ్యాట్ తినడం వల్లే వస్తుందని చెప్పటంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. 10% డైటరీ ఫ్యాట్ అనేది బ్లడ్ షుగర్ తయారు చేస్తుంది. ఫ్యాట్ వల్ల విటమిన్స్ అయినా ఏ, డి, ఈ, కే తయారు చేస్తుంది. శరీరానికి శక్తి సమకూరడానికి ఫ్యాట్ ప్రధాన ముడిసరుకు .ఫ్యాట్ వల్ల కార్బోహైడ్రేట్స్ ను శరీరం ఉత్పత్తి చేసుకుంటుంది.

**పిల్లలలో డయాబెటిస్ వస్తే ఏం చేయాలి :**

చాలామంది పిల్లలలో డయాబెటిస్ వచ్చినట్లయితే మాత్రం స్వీట్లు తినకూడదు అని చెబుతుంటారు. బర్త్‌డే కేకు, కుకీస్, ఐస్ క్రీమ్ క్రీములను యధావిధిగా తినవచ్చు. కానీ ప్రణాళిక ప్రకారం స్వీట్లు తింటే ఏ ప్రమాదమో లేదు. ఇతర పిల్లలు మాదిరిగానే ఆట పాటల్లో పాల్గొనవచ్చు అని కొడంగల్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లిల్లీ మేరి పేర్కొన్నారు.

# తెలంగాణ రాష్ట్రానికి 7 లక్షల కోట్ల అప్పును చేసి పెట్టిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే

## - ప్రదాని,హోం మంత్రికి పిర్యాదు..సానుకూల స్పందన

**-బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి న్యాయవాది కోపూరి సత్యనారాయణ గౌడ్**

న్యూ డిల్లీ నవంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ (టిఆర్ఎస్) ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను, ప్రభుత్వ యంత్రాంగాన్ని సంపూర్ణంగా పొల్యూటెడ్ చేసి వారి యొక్క స్వార్థపూరిత రాజకీయాల కోసం ప్రాజెక్టుల పేరుతో తెలంగాణ సంపదను ఖజానాను దోపిడీ చేసి తెలంగాణ రాష్ట్రానికి 7 లక్షల కోట్ల అప్పును చేసి పెట్టిన ఘనత బిఆర్ఎస్ పార్టీదని బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి న్యాయవాది కోపూరి సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు బుదవారం ఢిల్లిలో మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాం లో తెలంగాణా రాష్ట్రము లో జరిగిన అవినీతి,అక్రమాలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి కార్యాలయం దృష్టికి, హోంమినిస్టర్ అమిత్ షా గారి కార్యాలయం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, వారి నుండి మంచి స్పందన లభించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి స్వాతంత్ర సమరయోధుల ఆశయాలతో మంచి చేయాలని ఉద్దేశంతో వచ్చిన ఫ్రీడమ్ ఫైటర్ కోపూరి మొగులయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ కు అడ్డంకులు వేస్తూ, స్వాతంత్ర సమరయోధుల యొక్క డిమాండ్లను ఇంప్లిమెంట్ చేయకుండా, స్వాతంత్ర సమరయోధుడు కోపూరి మొగులయ్య గౌడ్ గారికి మంజూరు చేసిన పట్టా సర్టిఫికెట్ను ఇంప్లిమెంట్ చేయకుండా, స్వాతంత్ర సమరయోధుల ఆశయాలతో కూడిన పనులకు అడ్డంకులు పడుకుంటూ బిఆర్ఎస్( టిఆర్ఎస్) ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం వ్యవహరించిందని, అవినీతిని విచ్చలవిడిగా ప్రోత్సహించిందని తెలిపారు. స్వాతంత్ర సమరయోధుల ఆశయాలు నెరవేరుస్తామని, క్షేత్రస్థాయిలో ఫ్రీడమ్ ఫైటర్ కోపూరి మొగులయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ క్షేత్ర నిర్మాణాన్ని 108 కోట్లతో నిర్మిస్తామని ఇక ముందు ముందు తెలంగాణ రాష్ట్రంలో నాలుగు కోట్ల ప్రజలు సుఖ సంతోషాలతో నంబరాలు జరుపుకుంటారని తెలియజేశారు.పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా కాంటెస్టెడ్ ఎంపీ జి.సాయి గౌడ్, పీపుల్ ఫారం ఆఫ్ ఇండియా ఉమెన్ వింగ్ తెలంగాణ రాష్ట్ర చైర్ పర్సన్ నిర్మల రాణి, భారతదేశ పిరమిడ్ ప్రచారకుడు టి.చిన్న సాయిలు మరియు తెలంగాణ రాష్ట్ర పిరమిడ్ ధ్యాన ప్రచారకురాలు మహిళా విభాగం అడ్వైజర్ బి.వి.ఎన్ వరలక్ష్మి, పి.ఎస్.ఎస్.యమ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి.సంగమేశ్వర్, యువజన సంఘం నాయకులు శ్రీకాంత్ తదితరులు .

# ఫోన్ ట్యాపింగ్ కేసు.. భుజంగరావు మధ్యంతర బెయిల్ పిటిషన్ కొట్టివేత

హైదరాబాద్ నవంబర్ 14(ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడు, మాజీ అదనపు ఎస్పీ భుజంగరావుకు షాక్ తగిలింది. తనకు మధ్యంతర బెయిల్ ను పొడిగించాలని కోరుతూ భుజంగరావు.. నాంపల్లి కోర్టులో పిటిషన్ వేశాడు. అయితే, బుధవారం భుజంగరావు వేసిన పిటిషన్ ను కోర్టు కొట్టివేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టైన భుజంగరావుకు అనారోగ్య కారణాలతో మధ్యంతర బెయిల్ పొందాడు. రేవతితో ఆయన మధ్యంతర బెయిల్ గడువు ముగియనుంది. దీంతో మధ్యంతర బెయిల్ పిటిషన్ ను కొట్టేసిన నాంపల్లి కోర్టు రేపు సాయంత్రం 4 గంటల లోపు..తమ ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. కాగా, బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రతిపక్షాలపై ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు పోలీసులు గుర్తించిన విషయం తెలిసిందే. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ప్రస్తుతం విచారణ జరుగుతోంది. ఈ కేసులో పలువురు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే నలుగురికి మాజీ ఎమ్మెల్యేలకు నోటీసులు పంపించారు.

# తెలంగాణలో ఎమర్జెన్సీని తలపిస్తున్న రేవంత్ రెడ్డి పాలన

**- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆగ్రహం**

హైదరాబాద్ నవంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); తెలంగాణలో రేవంత్ రెడ్డి పాలన, ఇందిరా గాంధీ ఎమర్జెన్సీని తలపిస్తుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం తెలంగాణ భవన్ ఆయన మీడియాతో మాట్లాడుతూ..” కేసీఆర్ ఎంతో ముందు చూపుతో ముచ్చర్లలో 8 ఏళ్లు కష్టపడి దాదాపు 14 వేల ఎకరాలను సేకరించి 50 ఏళ్ల పాటు ఎలాంటి సమస్య లేకుండా ఫార్మా సిటీకి ప్లాన్ చేశారు. అప్పుడ

# జనజాతీయ గౌరవ్ దివస్ పురస్కరించుకొని నేడు ప్రధాని బీహార్ పర్యటన

న్యూఢిల్లీ, నవంబర్ 14జనజాతీయ గౌరవ్ దివస్ పురస్కరించుకుని ఈ నెల 15న బీహార్‌లోని జముయి పట్టణాన్ని ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ సందర్శిస్తారు. ఇది ఏడాది పాటు సాగే ధార్తీ ఆబా భగవాన్ బిర్సా ముండా 150వ జయంత్యుత్సవాల ప్రారంభాన్ని సూచిస్తుంది. ఉదయం 11 గంటల సమయంలో భగవాన్ బిర్సా ముండా గౌరవార్థం స్మారక నాణేన్ని, తపాలా బిళ్లను ప్రధాని విడుదల చేస్తారు. ఈ ప్రాంతంలోని గ్రామాలు, మారుమూల ప్రదేశాల్లో గిరిజన తెగల అభ్యున్నతికి, మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే లక్ష్యంతో రూ. 6,640 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేస్తారు.

ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ (పీఎం-జన్మన్) పథకం ద్వారా నిర్మించిన 11,000 ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో ప్రధానమంత్రి పాల్గొంటారు. అలాగే గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలను మెరుగుపరిచేందుకు పీఎం జన్మన్ పథకం ద్వారా నిర్మించిన 23 మొబైల్ మెడికల్ యూనిట్ల (ఎంఎంయూలు)తో పాటు ధార్తీ ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ (డీఏజేజీయూఏ) ద్వారా నిర్మించిన 30 ఎంఎంయూలను ప్రారంభిస్తారు.

ఔత్సాహిక గిరిజన వ్యాపారవేత్తలను ప్రోత్సహించేందుకు, జీవనోపాధి కల్పనకు తోడ్పడేందుకు 30 వన్ ధన్ వికాస్ కేంద్రాలు (వీడీవీకే), గిరిజన విద్యార్థుల కోసం సుమారు రూ.450 కోట్లతో నిర్మించిన 10 ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలను ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. మధ్యప్రదేశ్‌లోని చింద్వారా, జబల్‌పూర్‌లలో నిర్మించిన రెండు గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియలను ప్రారంభిస్తారు. అలాగే గిరిజన తెగల సుసంపన్నమైన చరిత్ర, సంస్కృతిని లిఖిత రూపంలో నిక్షిప్తం చేసి, సంరక్షించేందుకు జమ్మూలోని శ్రీనగర్‌లో, సిక్కింలోని గాంగ్‌టక్‌లో నిర్మించిన రెండు గిరిజన పరిశోధనా సంస్థలను కూడా ఆయన ప్రారంభిస్తారు.

గిరిజన ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలను మెరుగుపరిచేందుకు 500 కి.మీ. నూతన రహదారులతో పాటు పీఎం జన్మన్ ఆధ్వర్యంలో సామాజిక కేంద్రాలుగా పనిచేసేందుకు 100 మల్టీ పర్పస్ సెంటర్ల (ఎంపీసీ) నిర్మాణానికి ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు. అలాగే గిరిజన చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించే దృఢసంకల్పంతో రూ 1,110 కోట్లతో అదనంగా నిర్మించ తలపెట్టిన 25 ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలకు కూడా శంకుస్థాపన చేస్తారు.

వివిధ అభివృద్ధి పనులకు ప్రధానమంత్రి నిధులు మంజూరు చేశారు. వాటిలో పీఎం జన్మన్ ద్వారా రూ.500 కోట్లతో 25,000 గృహాల నిర్మాణం, ధార్తి ఆబా జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ (డీఏజేజీయూఏ) ద్వారా రూ 1960 కోట్ల వ్యయంతో 1.16 లక్షల ఇళ్ల నిర్మాణం, రూ. 1,100 కోట్లతో పీఎం జన్మన్ ద్వారా 66 వసతి గృహాలు, డీఏజేజీయూఏ ద్వారా 304 వసతి గృహాల నిర్మాణం, పీఎం జన్మన్ ద్వారా 50 మల్టీ పర్పస్ కేంద్రాలు, 55 మొబైల్ మెడికల్ యూనిట్లు, 65 అంగన్వాడి కేంద్రాలు, సికిల్ సెల్ అనీమియాను నిర్మూలించేందుకు 6 సహాయ కేంద్రాలు, రూ. 500 కోట్లతో డీఏజేజీయూఏ ద్వారా ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల పునరుద్ధరణతో సహా 300 ప్రాజెక్టులు ఉన్నాయి.

# అమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ హిందూ మహిళ...

న్యూ డిల్లీ నవంబర్ 14 (ఎక్స్ ప్రెస్స్ న్యూస్ );అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డోనాల్డ్ ట్రంప్ విజయం సాధించారు. ఆ తర్వాత ఆయన నంచలన నిర్ణయాలను తీసుకుంటున్నారు. ఇప్పటికే ఎలాన్ మస్క్, వివేక్ రామస్వాకి తన కేబినెట్‌లో చోటు కల్పించారు. తాజాగా హిందూ ఎంపీ తులసీ గబ్బార్డ్‌ని అమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్‌గా నియమించారు. తులసీ గబ్బార్డ్ గర్వించదగ్గ రిపబ్లికన్ అంటూ అభివర్ణించారు. తులసీ గబ్బార్డ్‌కు రెండు పార్టీల్లోనూ మద్దతు లభిస్తుందని ట్రంప్ పేర్కొన్నారు. ఆమె మనల్ని గర్వపడేలా చేస్తుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. తులసి గబ్బార్డ్ ఇంతకు ముందు డెమోక్రటిక్ పార్టీలో కొనసాగారు. ఆ తర్వాత రిపబ్లికన్ పార్టీలో భాగస్వాములయ్యారు.

తులసీ గబ్బార్డ్ ఎవరు..

తులసీ గబ్బార్డ్ దాదాపు రెండు దశాబ్దాలు యూఎస్ ఆర్మీ అయిన నేషనల్ గార్డ్‌లో సేవలందించారు. ఇరాక్, కువైట్‌లోనూ పని చేశారు. అయితే, ఆమెకు నిఘా విభాగంలో పనిచేసిన అనుభవం లేదు. ఆమె హోంల్యాండ్ సెక్యూరిటీ కమిటీలో పనిచేశారు. తులసి గబ్బార్డ్ 2013 నుంచి 2021 వరకు హవాయి పార్లమెంటు సభ్యురాలు. ఆమెకు భారత్‌తో ఎలాంటి సంబంధాలు లేవు. కానీ, ఆమె తల్లి హిందూ మతాన్ని స్వీకరించారు. దాంతో ఆమె తన పిల్లలకు హిందూ పేర్లు పెట్టారు. తులసి గబ్బర్డ్ సైతం హిందూ మతాన్ని విశ్వసిస్తారు. ఆమె పార్లమెంట్‌లో ప్రమాణ స్వీకారం చేసే సమయంలో భగవద్గీతపై చేయి వేసి ప్రమాణం చేశారు. 2020 సంవత్సరంలో తులసి గబ్బర్డ్ డెమోక్రటిక్ పార్టీ నుంచి అధ్యక్ష పదవికి తన అభ్యర్థిత్వాన్ని సమర్పించారు.

అయితే, మద్దతు లభించకపోవడంతో అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకోవాల్సి వచ్చింది. డోనాల్డ్ ట్రంప్, కమలా హారిస్ మధ్య డిబేట్ జరిగిన సమయంలో ట్రంప్‌ని సిద్ధం చేసింది తులసీ గబ్బార్డ్. 2020లో డెమోక్రటిక్ పార్టీ తరపున అధ్యక్ష పదవికి తులసి గబ్బర్డ్ తన అభ్యర్థిత్వాన్ని సమర్పించిన సమయంలో.. ఆ సమయంలో కమలా హారిస్ సైతం రేసులో నిలిచారు. తులసి గబ్బార్డ్, కమలా హారిస్ మధ్య పార్టీలో అంతర్గత చర్చ జరిగింది. ఇందులో తులసీ పేరు ప్రధానంగా వినిపించింది. గత ఎన్నికల్లో ట్రంప్, కమలా హారిస్ మధ్య డిబేట్ జరిగిన సమయంలో ట్రంప్‌ను సిద్ధం చేసిన వ్యక్తుల్లో తులసి గబ్బార్డ్ పేరు ప్రముఖంగా వినిపించింది. ఎన్నికల తర్వాత తులసికి కీలక పదవి ఇచ్చే అవకాశం ఉన్నట్లుగా ప్రచారం జరిగింది. ఈ క్రమంలో ట్రంప్ ఆమెను యూఎస్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్‌గా నియమించారు.

# హైదరాబాద్‌లో ఈశాన్య ప్రాంత వాణిజ్య, పెట్టుబడుల (నార్త్ ఈస్ట్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్ మెంట్) రోడ్ షోలో పాల్గొన్న డాక్టర్ సుకాంత మజుందార్

న్యూఢిల్లీ, నవంబర్ 14ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఎం డి ఒ ఎన్ ఇ ఆర్) ఈరోజు హైదరాబాద్ లో ఈశాన్య ప్రాంత వాణిజ్య, పెట్టుబడుల (నార్త్ ఈస్ట్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్ మెంట్) రోడ్ షో నిర్వహించింది. నగరంలో గతంలో నిర్వహించిన ఇలాంటి కార్యక్రమానికి వచ్చిన సానుకూల స్పందనను దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేసిన ఈ రోడ్ షో ఈశాన్య రాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలను అన్వేషిస్తున్న పెట్టుబడిదారులను అమితంగా ఆకర్షించింది. ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ, విద్యా శాఖల సహాయ మంత్రి డాక్టర్ సుకాంత మజుందార్, మిజోరాం గవర్నర్ డాక్టర్ హరిబాబు కంభంపాటి, ఇంకా మంత్రిత్వ శాఖకూ, పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక శాఖకూ చెందిన సీనియర్ అధికారులు, ఈశాన్య రాష్ట్రాల ప్రతినిధులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

ఈశాన్య ప్రాంత సుసంపన్న వారసత్వాన్ని ప్రముఖంగా వివరించిన సహాయ మంత్రి డాక్టర్ సుకాంత మజుందార్, ''భారతదేశానికి స్వాతంత్ర్యం రావడానికి చాలా కాలం ముందే, ఈశాన్య ప్రాంతం అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక, ఆర్థిక కేంద్రంగా ఉంది'' అని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతి పురాతనమైన చమురు బావి డిగ్ బోయ్ ఆయిల్ ఫీల్డ్, తేనీరు వంటి అంశాలతో అస్సోం ప్రాముఖ్యతను ఆయన ఈసందర్భంగా వివరించారు. ఈ ప్రాంతంలో టూరిజం, మెడికల్ టూరిజం, ఐటీ రంగాలకు ఉన్న అపారమైన అవకాశాలను అన్వేషించ కపోవడాన్ని ప్రస్తావిస్తూ... హైదరాబాద్ హెల్త్ కేర్, ఐటీ రంగాలు ఈశాన్య రాష్ట్రాలకు విస్తరించాలని, అక్కడి యువత, విద్యావంతులైన శ్రామిక శక్తిని, ప్రత్యేక సేవలకు పెరుగుతున్న డిమాండ్ ను అందిపుచ్చుకోవాలని కోరారు. హైదరాబాదీ సుగంధ ద్రవ్యాలు, ఈశాన్య రుచులను మేళవించిన ఫ్యూజన్ వంటకాలతో ఫుడ్ టూరిజానికి ఉన్న అపార సామర్థ్యాన్ని ఆయన ప్రముఖంగా చెప్పారు. ప్రభుత్వం 100 రోజుల విజయాలలో భాగంగా ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ కు చెందిన పీఎం-డీవైఎన్ఇ, ఎన్ఇఎస్ఐడిఎస్ వంటి పలు ప్రభావవంతమైన ప్రాజెక్టులు మంజూరు అయినట్టు తెలిపారు. రహదారి మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సంరక్షణ , వెదురు ప్రాసెసింగ్ పై దృష్టి సారించే ఈ ప్రాజెక్టులు ఈశాన్య భారతదేశం అంతటా ప్రజల జీవన ప్రమాణాలను పెంచుతాయి. ఈశాన్య రాష్ట్రాల సామర్థ్యాన్ని అన్వేషించి, దాని అద్భుతమైన గాథలో భాగస్వాములు కావాలని డాక్టర్ సుకాంత మజుందార్ పెట్టుబడిదారులను ఆహ్వానించారు.

మిజోరాం గవర్నర్ డాక్టర్ హరిబాబు కంభంపాటి తన ప్రసంగంలో... ఈశాన్య ప్రాంతం ఆసియాన్ ఆర్థిక వ్యవస్థలకు సులభంగా చేరుకోగలిగే వ్యూహాత్మక స్థానాన్ని కలిగి ఉందని, వ్యాపారాలకు లాభదాయకమైన అవకాశాలను అందిస్తుందని చెప్పారు. ఈశాన్య ప్రాంత కనెక్టివిటీ శరవేగంగా అభివృద్ధి చెందుతోందని ఆయన పేర్కొన్నారు. విస్తృతమైన రహదారి నెట్వర్క్, విస్తరిస్తున్న రైల్వే మార్గాలు, 17 విమానాశ్రయాలు ఈ ప్రాంత వ్యాపార సామర్థ్యాన్ని పెంచాయి. ఈశాన్య ప్రాంతం చరిత్ర, సంస్కృతి, సహజ సౌందర్యంతో సుసంపన్నమైన ప్రాంతం. ఇది చాలా కాలంగా మరుగున పడింది. కానీ ఇప్పుడు భారతదేశ గొప్ప ఆర్థిక చోదకాలలో ఒకటిగా తన సముచిత స్థానాన్ని పొందడానికి సిద్ధంగా ఉంది. ఈశాన్య ప్రాంతంలో వ్యాపార అనుకూల వాతావరణాన్ని పెంపొందించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయని ఆయన చెప్పారు.

'అడ్వాంటేజ్ నార్త్ ఈస్ట్ అండ్ ఇన్వెస్ట్ మెంట్ అండ్ ట్రేడ్ ఆపర్చ్యునిటీస్' అనే అంశంపై ఎండీఓఈఆర్ సంయుక్త కార్యదర్శి శ్రీమతి మొనాలిసా దాస్ మాట్లాడుతూ... ఈశాన్య ప్రాంతంలో అన్వేషించని అనేక గొప్ప అవకాశాలు ఉన్నాయని తెలిపారు. గత దశాబ్దంలో, ప్రభుత్వం అనేక పెండింగ్ ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసింది. వివిధ పథకాలు / కార్యక్రమాల ద్వారా స్థానిక నమూనాలకు, మిలియన్ల మందికి ప్రయోజనం చేకూర్చింది. ఐటీ అండ్ ఐటీఈఎస్, హెల్త్ కేర్, వ్యవసాయం, దాని అనుబంధ రంగాలు, విద్య, నైపుణ్యాభివృద్ధి, క్రీడలు, వినోదం, పర్యాటకం, ఆతిథ్యం, మౌలిక సదుపాయాలు, రవాణా, ఇంధనం వంటి వివిధ రంగాల్లో ఈ ప్రాంతం లో ఉన్న అవకాశాలను ఆమె వివరించారు. ఈ ప్రాంతంలో పెట్టుబడుల అవకాశాలను సులభతరం చేయడానికి, పెట్టుబడుల అనుకూల వాతావరణాన్ని పెంచడానికి ఎండిఒ ఎన్ఇఆర్ నిబద్ధతతో ఉందని ఆమె పేర్కొన్నారు. వ్యూహాత్మక పెట్టుబడులతో ఈశాన్య ప్రాంతం వృద్ధి సాధి స్తుందని, వివిధ రంగాల్లో అగ్రగామి గా ఎదగగలదని, స్థానిక ప్రజలకు, మొత్తం దేశానికి ప్రయోజనం చేకూరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖకు చెందిన డిపార్ట్ మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (డిపిఐఐటి) డైరెక్టర్ డాక్టర్ కాజల్ ఉన్నతి పథకాన్ని గురించి వివరించారు. దాని ప్రయోజనాలు, అనుబంధ ప్రోత్సాహకాల గురించి సమగ్ర అవగాహన కల్పించారు. ఈశాన్య భారతదేశంలో పారిశ్రామికీకరణ, ఆర్థిక వృద్ధిని పెంపొందించడమే ఉన్నతి పథకం లక్ష్యం. పెట్టుబడిదారులు, తయారీ కంపెనీలను ఆకర్షించడానికి, 'యాక్ట్ ఈస్ట్ పాలసీ'కి మద్దతు ఇవ్వడానికి, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి, ఎగుమతులను పెంచడానికి దేశీయ తయారీ, సేవలను ప్రోత్సహించడానికి ఈ పథకం ప్రోత్సాహకాలను అందిస్తుంది.

ఈశాన్య రాష్ట్రాలకు చెందిన ప్రభుత్వ అధికారులు, ఫిక్కీ ప్రతినిధులు వివిధ రంగాల్లో అవకాశాలపై విలువైన అవగాహనను పంచుకున్నారు. ప్రతి రాష్ట్రం తమ ప్రత్యేక పెట్టుబడి అవకాశాలపై సమగ్ర అవలోకనాలను సమర్పించింది. ఈ కార్యక్రమం బహుళ ప్రముఖ వ్యాపారాల నుండి క్రియాశీల భాగస్వామ్యాన్ని ఆకర్షించింది. ఈ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టడంపై బలమైన ఆసక్తిని ప్రతిబింబించింది.

ఈశాన్య రాష్ట్రాల పెట్టుబడదారుల సదస్సుకు ముందు జరిగిన కార్యక్రమాల్లో భాగంగా అస్సాం, త్రిపుర, మిజోరాం, మేఘాలయ, సిక్కిం, నాగాలాండ్ సహా వివిధ రాష్ట్రాలతో విజయవంతంగా రౌండ్ టేబుల్ సమావేశాలు జరిగాయి. గతంలో ముంబయి, హైదరాబాద్, కోల్ కతా, బెంగళూరుల్లో జరిగిన రోడ్ షోలకు విశేష స్పందన లభించగా, వైబ్రంట్ గుజరాత్లో జరిగిన స్టేట్ సెమినార్... పెట్టుబడిదారులను గణనీయంగా ఆకర్షించింది.

హైదరాబాద్ రోడ్ షో... పెట్టుబడిదారుల్లో ఆసక్తిని రేకెత్తించింది. మార్పుకు సంకేతంగా భావించిన హైదరాబాద్ రోడ్ షోలో ఈశాన్య రాష్ట్రాల్లో పెట్టుబడి అవకాశాలపై ఆసక్తిని రేకెత్తించే అనేక బి 2 జి సమావేశాలు జరిగాయి.

# కుడా చైర్మన్‌గా రెండవ సారి బాధ్యతలు స్వీకరించిన సోమిశెట్టి

అమరావతి, నవంబర్ 14: కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటి కుడా చైర్మన్ గా సోమిశెట్టి వెంకటేశ్వర్లు గురువారం బాధ్యతలు స్వీకరించారు. కర్నూలు నగరంలోని కుడా కార్యాలయం నందు కుటుంబ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, అధికారులు, అభిమానుల మధ్య జిల్లా జాయింట్ కలెక్టర్, కుడా వైస్ చైర్మన్, జాయింట్ కలెక్టర్ బి.నవ్య సమక్ష్యంలో పదవీ బాధ్యతలను సోమిశెట్టి వెంకటేశ్వర్లు స్వీకరించారు.

ఈ సందర్భంగా సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ? ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తనపై నమ్మకంతో 2వ సారి కుడా చైర్మన్ గా అవకాశం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం తన పై నమ్మకంతో ఇచ్చిన పదవిని సక్రమంగా చేపట్టి వారు నాపై ఉంచిన నమ్మకాన్ని ఎక్కడా వమ్ము చేయకుండా, అవినీతి అక్రమాలకు తావులేకుండా నిర్వర్తిస్తానని తెలిపారు. అక్రమ లేఅవుట్లు వేసి ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే వారిని ఎవరినీ వదిలి పెట్టేది లేదన్నారు. హంద్రీ, పోరంబోకు స్థలాలో, డి లైన్ పరిధిలో కొంత మంది అక్రమ లేఅవుట్లు వేసి ప్రభుత్వ రుసుం చెల్లించకుండా మొండిచేయి చూపిస్తున్నారని, అలాంటి వారు ఏ స్థాయిలో ఉన్నా వదిలి పెట్టేది లేదన్నారు.

ఈ కార్యక్రమంలో మాజి రాజ్యసభ సభ్యులు టి.జి.వెంకటేశ్, కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్, తెలుగుదేశంపార్టీ నాయకులు సోమిశెట్టి నవీన్, వై.నాగేశ్వరరావు యాదవ్, నందయల నాగేంద్ర, సోమిశెట్టి కిషోర్, ఎల్.వి.ప్రసాద్, మహేశ్ గౌడ్, పేరపోగు రాజు, పి.చిన్న మారెన్న తదితరులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల అభ్యున్నతే ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**-ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం జాతీయ కార్యదర్శి పిట్టల రాజు**

హైదరాబాద్ నవంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని వారి అభ్యున్నతికి కృషి చేస్తుందని ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం జాతీయ కార్యదర్శి పిట్టల రాజు పేర్కొన్నారు తనకు ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీలో బాధ్యతలు ఇచ్చి ప్రోత్సహించినందుకు జాతీయ అధ్యక్షుడు కేబీ శ్రీధర్ , జాతీయ కార్యనిర్వహక అధ్యక్షురాలు ఎస్ ఎన్ ఉదయలక్ష్మి లకు ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పర్యటించి ఓబీసీల అభ్యున్నతికై కృషి చేస్తూ ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రానున్న స్థానిక ఎన్నికల్లో ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను నిలబెట్టి గెలిపించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు అలాగే జార్ఖండ్ మహారాష్ట్రలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ కలిసి వచ్చే పార్టీలతో కలిపి ప్రచారంలో పాల్గొనే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ పంచ సూత్రాలు అయిన మాతృ ప్రేమతో పరిపాలన ప్రజలందరికీ విద్య వైద్యం ఉచితం భారతదేశం మొత్తం సంపూర్ణ మద్య పాన నిషేధం మతసామరస్యాన్ని పాటిస్తూ గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించడం మానవసేవే మాధవసేవ నినాదాలకు ఆకర్షితునై ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పిట్టల రాజు పేర్కొన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడుగు బలహీన వర్గాల అభివృద్ధికై గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని విజ్ఞప్తి చేశారు కలిసి వచ్చే పార్టీలతో కూటమిగా ఏర్పడి ప్రజల్లోకి వెళ్లనున్నట్లు తెలిపారు

# 16 న బండారుపల్లి రామచంద్రారావుకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార సత్కారం

హైదరాబాద్ నవంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );భారత మాజీ ప్రధాని పండిత్ జవహర్లాల్ నెహ్రూ జయంతి బాలల దినోత్సవ సందర్భంగా సాహితీ జిగిష సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యం లో ఈ నెల 16 న హైదరాబాద్ లోని చిక్కడపల్లి త్యాగరాయ గాన సభ లో కళా దీక్షితుల కళావేదిక పై బండారుపల్లి రామచంద్రారావు కు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార సత్కారం జరుగుతుందని సాహితీ జిగిష సంస్థ కార్యదర్శి పులిగడ్డ లలిత వాణి, వ్యవస్థాపకురాలు పులిగడ్డ విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి కళాశారదలు నేడొక సంయుక్త ప్రకటనలో తెలిపారు. బాలల దినోత్సవ సందర్భంగా సాహితీ జిగిష సాహిత్య సాంస్కృతిక సంస్థ నిర్వహించిన పౌరాణిక క్విజ్ పాఠశాల విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దూరి వెంకట దాసు, సభాధ్యక్షులు ప్రముఖ కవి రఘు శ్రీ హాజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు.

# ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా రఘురామకృష్ణరాజు ఏకగ్రీవం

అమరావతి నవంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా రఘురామకృష్ణరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత నాలుగురోజులుగా జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల సందర్భంగా కూటమి ప్రభుత్వం డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్, విప్‌ల పేర్లను ప్రకటించింది. ఈ సందర్భంగా నిన్న డిప్యూటీ స్పీకర్ పదవికి రఘురామకృష్ణరాజు నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ పేరును మంత్రి నారా లోకేష్ , డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ , విప్ విష్ణుకుమార్ రాజు ప్రతిపాదించారు. ఒకే ఒక నామినేషన్ రావడంతో డిప్యూటీ స్పీకర్‌గా రఘురామకృష్ణరాజు ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు స్పీకర్ అయ్యన్నపాత్రుడు గురువారం శాసనసభలో ప్రకటించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉండి నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. గత వైసీపీ హయాంలో నరసాపురం లోక్‌సభ స్థానం నుంచి వైసీపీ పోటీగా గెలిచారు. అప్పటి సీఎం జగన్ విధానాలు నచ్చక పార్టీలోనే ఉంటూ పార్టీకి, పార్టీ అధ్యక్షుడికి వ్యతిరేకంగా దాదాపు మూడు సంవత్సరాల పాటు బాహాటంగా విమర్శలు చేశారు. దీంతో ఆగ్రహించిన వైసీపీ సర్కార్ రఘురామకృష్ణరాజుపై రాజద్రోహం కేసుపెట్టింది.

# పాలికి ప్రాచీన భాష హోదాను కల్పించాం : పీఎం

న్యూఢిల్లీ, నవంబర్ 14ద్వారా సమీపంలోని పట్టణాలు, నగరాల్లో ఉద్యోగ, విద్య, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయి.

భారతదేశ వ్యాప్తంగా వివిధ రైల్వే స్టేషన్లలో ఏర్పాటు చేసిన 18 ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధి కేంద్రాలను ప్రధాన మంత్రి జాతికి అంకితం చేశారు. ఇవి రైల్వే స్టేషన్లలో తక్కువ ధరకే ఔషధాలను ప్రయాణికులకు అందిస్తాయి. ఇవి జనరిక్ ఔషధాలపై అవగాహన పెంచడంతో పాటు, వాటి వినియోగాన్ని ప్రోత్సహిస్తాయి. తద్వారా ఆరోగ్య సంరక్షణపై చేసే వ్యయం తగ్గుతుంది.

పెట్రోలియం, సహజవాయు రంగంలో రూ. 4,020 కోట్ల విలువైన వివిధ కార్యక్రమాలకు ప్రధాన మంత్రి శంకుస్థాపన చేశారు. పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్‌జి)ని గృహాలకు సరఫరా చేయడం, వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు స్వచ్ఛమైన ఇంధనాలను అందించాలనే దృక్పథానికి అనుగుణంగా, బీహార్‌లోని అయిదు ప్రధాన జిల్లాలైన మధుబని, సుపాల్, సీతామర్హి, షెయోహర్‌లో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సిజిడి) వ్యవస్థ అభివృద్ధికి దర్భంగా వద్ద ప్రధాన మంత్రి శంకుస్థాపన చేశారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలోని బరౌనీ రిఫైనరీకి చెందిన తారు తయారీ యూనిట్‌కు కూడా ఆయన శంకుస్థాపన చేశారు. ఇది దిగుమతిలపై ఆధారపడకుండా దేశీయంగా తారును ఉత్పత్తి చేస్తుంది.

# కుట్రలకు భయపడేవాళ్లు ఎవ్వరూ లేరు.. అరెస్ట్ చేసుకో...

## - రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌కెసిఆర్ సవాల్

హైదరాబాద్ నవంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );కుట్రలకు భయపడేవాళ్లు ఎవ్వరూ లేరు.. అరెస్ట్ చేసుకో రేవంత్ రెడ్డి అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ స్పష్టం చేశారు. లగచర్ల దాడి ఘటన కేసులో ప్రభుత్వం కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఆయన రిమాండ్ రిపోర్ట్‌లో పోలీసులు కేటీఆర్ పేరును సైతం ప్రస్తావించారు. ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్రలో కేటీఆర్‌తో బీఆర్ఎస్ నేతల ఆదేశాలు ఉన్నాయని.. రైతులను ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టారని రిమాండ్ రిపోర్ట్‌లో పోలీసులు పేర్కొన్నారు. ఈ క్రమంలో కేటీఆర్ సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీరుపై సోషల్ మీడియా వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవనిదిరా కుట్ర? ఏంది ఆ కుట్ర? అంటూ తీవ్రంగా స్పందించారు. నీకు ఓటేసిన పాపానికి వారి భూములను కాజేయాలనుకోవడం కుట్ర కాదా? అంటూ నిలదీశారు. నీ అల్లుని కోసమో, అన్న కోసమో.. రైతన్న నోట్లో మట్టి కొట్టడం కుట్ర కాదా? అంటూ ప్రశ్నించారు. గత తొమ్మిది నెలలుగా రైతుల జీవితాలను రోడ్డుకు ఈడ్వడం కుట్ర కాదా? ధ్వజమెత్తారు. నీ ప్రైవేట్ సైన్యంతో తండ్రిని కొడుక్కి, బిడ్డను తల్లికి, భార్యను భర్తకి దూరం చెయ్యడం ఎవరి కుట్ర? అని మండిపడ్డారు. పేద లంబాడా రైతులను బూతులు తిట్టి, బెదిరించింది ఎవరి కుట్ర? ఎవని కోసం కుట్ర! మర్లపడ రైతులు, ఎదురు తిరిగిన పాపానికి నడవలేకుండా చిత్రహింసలు పెట్టింది ఎవరి కుట్ర? అంటూ ప్రశ్నించారు. 50 లక్షల బ్యగులతో దొరికిన దొంగలకు, రైతు కష్టం కుట్రగా కాక ఎలా కనిపిస్తుంది? అంటూ ఘాటుగా స్పందించారు. నన్ను ఏదో ఒక కేసులో నువ్వు ఇరికించి అరెస్ట్ చేస్తావని ఎప్పుడో తెలుసునని.. రైతుల గొంతెత్తినందుకు అరెస్ట్ చేస్తే గర్వంగా జైలుకు పోతానన్నారు. నీ కుట్రలకు భయపడేవాళ్లు ఎవ్వరూ లేరు.. అరెస్ట్ చేసుకో రేవంత్ రెడ్డి.. చూద్దువుగాని నిజానికి ఉన్న దమ్మేంటో అంటూ 'ఎక్స్' పోస్ట్‌లో కేటీఆర్ స్పష్టం చేశారు.

# ఆత్మహత్య సమస్యలకు పరిష్

# ఘనంగా శ్రీ చైతన్య స్కూల్ ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 14: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు నిర్వహించారు .

నవంబర్ 14 జాతీయ బాలల దినోత్సవం పురస్కరించుకొని పిల్లలకు పలు కార్యక్రమాలు నిర్వహించి, ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు చాలా ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ మాట్లాడుతూ బాలల దినోత్సవాన్ని జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని, ఇలాంటి కార్యక్రమాలు పిల్లలకు నిర్వహించడం వల్ల వారి యొక్క మానసిక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు శ్రీ చైతన్య విద్యా సంస్థలు ఎప్పుడు కూడా నిర్వహిస్తూ పిల్లల ఉత్సాహానికి, వారి విద్యకు తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నటువంటి యాజమాన్యాలకి నిజంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ శ్రీధర్, ఏజీఎం ముద్ర కోల రాజు, అకాడమిక్ కోఆర్డినేటర్ ప్రవీణ్, ప్రిన్సిపాల్ సురేష్ కుమార్, డిన్ అంజయ్య, ప్రైమరీ ఇంచార్జ్ రజిత,ప్రవళిక, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ హరీష, పిఠఱటి సుధాకర్,మారుతి, ఏవో సుధీర్, ఉపాధ్యాయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

కరీంనగర్, నవంబర్ 14: (నేటినిజం ప్రతినిధి) కరీంనగర్ లోని భగత్ నగర్ అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్, వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనిటాట్స్, అల్ఫోర్స్ ప్రైమరీ స్కూల్లో, అల్ఫోర్స్ హైస్కూల్లో, అల్ఫోర్స్ గర్ల్స్ హైస్కూల్ల

గురువారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసినటువంటి బాలల దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆల్ ఫోర్స్ చైర్మన్ డాడ వి. నరేందర్ రెడ్డి ఛైర్మెన్ హాజరై మాట్లాడారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు మన భారతదేశంలో బాలల దినోత్సవాన్ని చాలా గొప్పగా ప్రేమ ఆప్యాయతలు విరజిలేటట్లుగా నిర్వహించుకుంటారని తెలిపరం బాలల ద్వారా లోకంలో సంతోషం వెల్లువిరుస్తుందని చెప్పారు.

బాలల దినోత్సవం పిల్లలకు ఒక గొప్ప పండుగ అని, అనేక రకమైన వినోదాత్మక కార్యక్రమాలు చేస్తారని, సంభరాలు జరుపుకొని ఉత్సాహానికి నాంధిపలుకుతారని చెప్పారు.

ప్రస్తుత పోటీ ప్రపంచంలో బాలల వికాసానికై సమయం వ్యచించాల్సిన అవసరం ఎంతగానో ఉందని పేర్కొన్నారు.

భారతదేశానికి జవహర్లాల్ నెహ్రూ చేసిన సేవలు ఎంతో విశిష్టమైనవని, భారతదేశానికి ప్రపంచం వ్యాప్తంగా ఎనలేని గుర్తింపును తెచ్చిందని గుర్తు చేస్తు వారి సేవలను స్మరించుకున్నారు.

వారు అనుసరించిన వైఖరి, విధానాలు ఇతర దేశాలకు మార్గదర్శకంగా ఉన్నాయని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు.

విద్యార్థులకు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాముఖ్యత ఇవ్వాలని సూచిస్తు తల్లిదండ్రులు సైతం వారి పిల్లల అభిష్టం మేరకు కార్యక్రమాలను నిర్వహించి వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి ముందుకు సాగాలని కోరారు.

వేడుకలలో బాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి చాచా నెహ్రూ బాలల నెహ్రూ, పిల్లలం దేవుళ్ళం చల్లని వారే, గుమ్మాడి గుమ్మాడి, పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రదర్శించిన నృత్యాలు ఆలోచింపచేశాయి.

వేడుకలను పురస్కరించుకొని నిర్వహించినటువంటి పలు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రోత్సాహాకాలను అందజేసి ఉత్సాహపరిచారు.

అదేవిదంగా విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తిని వెలికి తీయడానికై పలు క్రీడా పోటీలు నిర్వహించి నూతనోత్సహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబులెన్స్ బ్లాస్ట్..! తృటిలో ప్రాణాలతో బయటపడ్డ గర్భిణి..

ముంబై నవంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );మహారాష్ట్రలో ఘోర ప్రమాదం చోటు చేసుకున్నది. జల్గావ్ జిల్లాలో అంబులెన్స్ ఇంజిన్‌లో మంటలు చెలరేగాయి. ఆ తర్వాత ఆక్సిజన్ సిలిండర్ పేలిపోయింది. గర్భిణితో పాటు ఆమె కుటుంబం తృటిలో ప్రాణాలతో బయటపడ్డారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఘటన బుధవారం జరగ్గా.. ఆక్సిజన్ సిలిండర్ పేలుడు ధాటికి చుట్టుపక్కల ఉన్న ఇండ్ల అద్దాలు సైతం పగిలిపో యినట్లు తెలుస్తున్నది. ఈ ప్రమాదం లో ఎవరూ గాయపడలేదని పోలీసు అధికారులు పేర్కొన్నారు. వివరాల్లోకి వెళితే.. జల్గావ్‌లోని దాదావాడి సమీపంలోని జాతీయ రహదారిపై అంబులెన్స్‌లో పేలుడు జరిగింది. ఓ గర్భిణితో పాటు కుటుంబీకులను ఎరండోల్ ప్రభుత్వ ఆసుపత్రి నుంచి జల్గావ్ జిల్లా హాస్పిటల్‌కు తరలిస్తున్న సమయంలో అంబులెన్స్‌లో మంటలు చెలరేగాయి. డ్రైవర్ ఇంజిన్‌లో నుంచి మంటలు రావడం గమనించి వెంటనే వాహనాన్ని నిలిపివేశాడు. ఆ తర్వాత వాహనంలో ఉన్న వారందరినీ దింపివేశాడు. ప్రమాదం తర్వాత పలువురు అక్కడికి చేరుకోగా.. దూరంగా ఉండాలంటూ అప్రమత్తం చేశాడు. ఆ తర్వాత కొద్ది సమయానికి అంబులెన్స్‌లో ఉన్న ఆక్సిజన్ ట్యాంక్ భారీ శబ్దంతో పేలిపోయింది. ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదని.. అంబులెన్స్‌లో ఉన్న వారంతా సురక్షితంగా బయటడి నట్లుగా పోలీసులు వివరించారు.

# కేరళ మోడల్ స్కూల్‌కో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 14: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని కేరళ మోడల్ స్కూల్ లో గురువారం స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పలు తరగతులకు విద్యా బోధన చేశారు. భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినన్ని పురస్కరించుకొని, ప్రతిఏటా నిర్వహించే బాలల దినోత్సవంలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా బోధన చేశారు. కరస్పాండెంట్ సతీ మనోజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు బాలా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సే రైటింగ్ కాంపిటీషన్ పోస్టర్‌ని ఆవిష్కరించిన నాయిమా నాసారి

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 14: (నేటినిజం ప్రతినిధి): సిరిసిల్ల జిల్లా కోర్ట్ ప్రాంగణంలో ఈ నెల 20వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాధులకు "ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రస్తుత కాలంలో రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత" అనే అంశంపై వ్యాస రచన పరీక్ష యొక్క పోస్టర్ ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ నాయిమా నాసారి జిల్లా చైర్మన్ ఇరుకుల అశ్విన్ చంద్ర ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరణ చేశారు.

ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయిమా నాసారి మాట్లాడుతూ తెలంగాణ పిసిసి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ నాయకత్వంలో, కోఆర్డినేటర్ మేకల కమలాకర్, మోమిన్ రోషన్ జమీర్,ఈ జెపి ప్రమీల, గడిపి ప్రశాంత్ నాయకత్వంలో ఎస్ఏ వ్యాసరచన నిర్వహిసున్నారని, ప్రతి ఒక్క న్యాయవాది ఇట్టి కార్యక్రమంలో భాగస్వామ్యులు అయి తమవంతు సలహాలను వ్యాసం రూపలో అందించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా లీగల్ సెల్ వైస్ ప్రెసిడెంట్ కొండాపురం వెంకట్ రెడ్డి, సీనియర్ న్యాయవాది ధర్మేందర్, కన్వీనర్ వివేక్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు అన్వార్ అలీ, అనిల్ భగవాన్, తిరుపతి, చంద్రశేఖర్, అనూష, యమున పాల్గొన్నారు.

# కృష్ణవేణి స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 14: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులుగా పాల్గొని, పిల్లలందరికీ చాలా చక్కగా పాఠాలను బోధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సన్నిధి వెంకట కృష్ణ, ప్రిన్సిపల్ పి రాజగోపాల చారి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించడం పట్ల పాఠశాల డైరెక్టర్ అందరినీ అభినందించారు.

సేవా శిక్షణ సంస్కారము
కరుణశ్రీ సేవా సమితి
(V.H.P.సేవా ప్రకల్పము)
కారుణ్యసింధు ఆశ్రమము
అరక్షిత బాలుర అవాసము & వృత్తి విద్య శిక్షణ కేంద్రం
17-1-474, కృష్ణానగర్ కాలనీ, సైదాబాద్, హైదరాబాద్ - 500059, 9000889785
(1999-2024)
రజతోత్సవ సమారోహము
స్వస్తిశ్రీ క్రోధినామ సం॥ర కార్తీక బహుళ విదియ
తేది : 17-11-2024, ఆదివారం, ఉదయం 10:30 ని॥లకు
స్థలం : వినయ్ నగర్ కమ్యూనిటి హాల్, ఐ.ఎస్.సదన్ x రోడ్ దగ్గర
ముఖ్య అతిథి
శ్రీ అజయ్ కుమార్ పాలిక్ గారు
వి.హెచ్.పి అఖిల భారత సేవా ప్రముఖ్
విశేష అతిథులు
జస్టిస్ శ్రీమతి మాధవి దేవి గారు
న్యాయమూర్తి, తెలంగాణ హైకోర్టు
శ్రీ సర్వేశ్వరానంద శివ యోగి స్వామిజీ
సర్వేశ్వరానందపీఠం, దుద్యాల, సంగారెడ్డి/మెదక్
శ్రీ భోజనపల్లి నర్సింహ మూర్తి గారు
వి.హెచ్.పి ప్రాంత అధ్యక్షులు
శ్రీ కోమల్ల రాజేందర్ రెడ్డి గారు
వి.హెచ్.పి ప్రాంత సేవా ప్రముఖ్
సభాధ్యక్షులు
ఆచార్య కడాలి సత్యమూర్తి గారు
అధ్యక్షులు, కరుణశ్రీ సేవా సమితి
సభ నిర్వహణ
శ్రీ కసిరెడ్డి వెంకట్ రెడ్డి గారు
విశ్వహిందూ సంపాదకులు
స్వాగత కమిటి
మూసపేట రామరాజు గారు
అ.భా సంచార ప్రముఖ్ కోశధికారి
లక్ష్మీనారాయణ గారు
ప్రాంత వి.హెచ్.ప కార్యదర్శి
కొండూరు విద్యాసాగర్ రెడ్డి గారు
శ్రీ సరస్వతి విద్యాసదన్ క్షేత్ర సేవా ప్రముఖ్
తుమ్మ పురుషోత్తం రెడ్డి గారు
వి.హెచ్.ప పరిషత్ జిల్లా అధ్యక్షులు
తిరన్నగారి సురేందర్ రెడ్డి
కారుణ్య సింధు ఆశ్రమ సంచాలక సమితి సభ్యులు,
గుర్రం సుదర్శన్ రెడ్డి
కారుణ్య సింధు ఆశ్రమ సంచాలక సమితి సభ్యులు,
సి.హెచ్.లక్ష్మీనారాయణాచారి గారు
వి.హెచ్.ప గౌరవ సంపాదకులు
శాలివాహన వెంకటరమణాచారి గారు
వి.హెచ్.ప క్షేత్ర కార్యదర్శి ప్రముఖ్
అందరూ ఆహ్వానితులే...
పుష్పాల వెంకటేశ్వర రావు
కార్యదర్శి
7386247393
రాజపేట సత్యనారాయణ
కోశాధికారి
8555800196
కార్యవర్గము
కరుణశ్రీ సేవా సమితి
కారుణ్య సింధు, కారుణ్య భారతి, కారుణ్య జ్యోతి

# రాష్ట్ర ఆర్థిక సంఘాల పాత్రను పెంచడమే ధ్యేయం

న్యూఢిల్లీ, నవంబర్ 14పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ (ఎమ్ఓపీఆర్) ఈ నెల 14న న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో "ఫైనాన్స్ కమిషన్స్ కాన్క్లేవ్ - డివల్యూషన్ టు డెవలప్‌మెంట్" (ఆర్థిక సంఘాల చర్చావేదిక ? అభివృద్ధి కోసం అధికారాల అప్పగింత) అంశంపై చర్చావేదికను నిర్వహించనుంది. పంచాయతీ రాజ్ సంస్థ (పీఆర్ఐ) లకు మరిన్ని అధికారాల అప్పగింతను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ఉద్దేశం. 16వ ఆర్థిక సంఘం అధ్యక్షుడు డాక్టర్ అరవింద్ పనగారియా ఈ చర్చా వేదికకు నాయకత్వం వహించనున్నారు. గ్రామీణ ప్రాంతాల స్థానిక సంస్థ (ఆర్ఎల్‌బీ)లకు నిధులను సమర్థంగా కేటాయించడంలో రాష్ట్ర ఆర్థిక సంఘాల (ఎస్ఎఫ్‌సీల) పాత్రను ఇప్పటి కన్నా పెంచాలన్నది దీని ఉద్దేశం. ఈ చర్చావేదిక ఆసక్తిదారుల (స్టేక్ హోల్డర్స్)ను ఒక చోటుకు తీసుకురానుంది. స్థానిక పరిపాలనలో, ఆర్థిక అధికారాల అప్పగింతలో ప్రమేయం ఉన్న వివిధ ఆసక్తిదారుల మధ్య చర్చలను, సమన్వయాన్ని పెంచడం ఈ కాన్క్లేవ్ ధ్యేయం. ఈ కార్యక్రమంలో 16వ ఆర్థిక సంఘం సభ్యులు, పంచాయతీ రాజ్ శాఖ, ఆర్థిక శాఖ, గృహ నిర్మాణం- పట్టణ వ్యవహారాల శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, నిపుణులు, తొమ్మిది రాష్ట్రాలకు చెందిన రాష్ట్ర ఆర్థిక సంఘాల చైర్ పర్సన్‌లు పాల్గొంటారు. ఆ తొమ్మిది రాష్ట్రాల్లో ఆంధ్ర ప్రదేశ్, అసోం, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, గుజరాత్, కర్ణాటక, కేరళ, తెలంగాణ, ఉతరప్రదేశ్.. ఉన్నాయి. కార్యక్రవంలో పాల్గొనే వారు ఎస్ఎఫ్‌సీల పనితీరుపై తమ తమ అనుభవాలను, లోతైన అవగాహనను ఇప్పటికీ రాష్ట్ర ఆర్థిక సంఘాలను (ఎస్ఎఫ్‌సీ లను) ఏర్పాటు చేయని రాష్ట్రాల ఆర్థిక విభాగాలతో పంచుకొనేందుకు అవకాశం ఉంది.

స్థానిక సంస్థలలో ఆర్థిక అంశాల అజమాయిషీని పటిష్టపరచడం, మరీ ముఖ్యంగా ఎస్ఎఫ్‌సీ లను సమర్థంగా నిర్వహించడం ముఖ్యమని చాటిచెబుతూ, ఈ చర్చావేదికలో నాలుగు కీలక కార్యక్రమాలు ఉండబోతున్నాయి:

ప్రారంభ కార్యక్రమం: దీనిలో పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శులు, పట్టణ- గృహ నిర్మాణ వ్యవహారాల శాఖకు చెందిన కార్యదర్శులే కాక 16వ ఆర్థిక సంఘం అధ్యక్షుడు డాక్టర్ అరవింద్ పనగారియా కూడా కీలకోపన్యాసాన్ని ఇవ్వనున్నారు. పంచాయతీ రాజ్ శాఖ జేఎస్ కూడా తన ఆలోచనలను వెల్లడిస్తారు.

కార్యక్రమం ఎ : స్థానిక సంస్థ గ్రాంటులను గురించి ? ఈ కార్యక్రమంలో టైడ్ గ్రాంటులు, అన్‌టైడ్ గ్రాంటులకు సంబంధించిన సవాళ్ళపైన, అవకాశాలపైన, ఆన్‌లైన్ మాధ్యమం అందుబాటుపైన, స్థానిక సంస్థల అకౌంట్ల ఆడిట్ పైన, ఇంకా గ్రాంటుల వినియోగానికి సంబంధించిన అంశాలపైన దృష్టి సారించనున్నారు.

కార్యక్రమం ఎఎ: పంచాయతీల ఆర్థిక వనరులను గురించి ? ఈ కార్యక్రమంలో భాగంగా, పంచాయతీలకు ఆదాయ మార్గాలను పెంచేందుకు అనుసరించదగ్గ వ్యూహాలతో పాటు నిధుల అందజేతపైన, విధులపైన చర్చించనున్నారు. ముగింపు కార్యక్రమం ? ఈ కార్యక్రమంలో వ్యయ విభాగ కార్యదర్శి ప్రసంగం, 16వ ఆర్థిక సంఘం అధ్యక్షుని ప్రసంగం ఉంటాయి.

రాష్ట్ర ఆర్థిక సంఘాల ముఖ్యావనరాలను గురించి ప్రధానంగా చర్చించి, వాటిని నెరవేర్చేందుకు గల అవకాశాలను ఈ చర్చావేదిక అందించనుంది. అట్టడుగు స్థాయిలో దీర్ఘకాలం పాటు అభివృద్ధికి తోడ్పడే ఒక బలమైన, మరింత ప్రతిస్పందనపూర్వక ప్రాథమిక కార్యాచరణ ప్రణాళికను ప్రోత్సహించడం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఎస్ఎఫ్‌సీ సిఫారసులను సకాలంలో సిద్ధం చేసి, వాటిని సంబంధిత వర్గాల దృష్టికి నివేదించి అమలుపై దృష్టి సారించడాన్ని గురించి, నిధులను ప్రభావవంతమైన విధంగా కేటాయించడాన్ని ప్రోత్సహించడాన్ని గురించి, అట్టడుగు స్థాయిలో అభివృద్ధి సాధనకు ఆసక్తిదారులందరిలో సహకారాన్ని పెంచాలనే అంశాలపైన ప్రధానంగా చర్చలు జరగనున్నాయి.

# మేము అధికారంలో ఉన్నాము కాబట్టి సహనాన్ని పాటిస్తున్నాం

**-కావాలని ఇలాగే దాడులు చేస్తే ప్రతి దాడులు ఉంటాయి**
**-మా మీద కేస్ లు అయిన సరే మీ మీద దాడులు చేస్తాము**
**-మమ్ములను రెచ్చగొట్టకండి..సంయమనం పాటించండి**
**- పోలీస్ లతో కొట్టించి మల్లన్న సాగర్ కోసం భూములను గుంజుకున్నారు**
**-మీ లాగ మేము ప్రజలపై దాడులకు పాల్పడలేదు**
**-ఖమ్మం రైతులను కొట్టి రైతులకు బేడీలు వేసింది మీరు కాదా**
**-మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి నిప్పులు**

హైదరాబాద్ నవంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );పదేళ్ళ పాటు అధికారాన్ని అనుబవించిన బిఆర్ఎస్ నేతలకు పదవి లేక పోవడం తో ఏటుపాలు పోవడం లేదని, పదవి కాంక్షతో ప్రబుత్వం పై అధికారులపై దాడులకుపాల్పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకపడ్డారు.. మీరు కావాలని ఇలాగే దాడులు చేస్తే ప్రతి దాడులు ఉంటాయి..మా కార్యకర్తలు సీఎం కు మంత్రులకు అండగా ఉంటాము.ఫస్ట్ ఛాన్స్ ఇచ్చాము కాబట్టి పోలీస్ లకు పదిలి వేసాము..మళ్ళీ రిపీట్ అయితే ప్రతి దాడులు ఉంటాయి..మా మీద కేస్ లు అయిన మీ మీద దాడులు చేస్తాము.రేవంత్ రెడ్డి మీద కుట్రలు చేస్తే తిప్పి కొడతాము.మీ వ్యూహాలకు ప్రతి వ్యూహాలు చేస్తాము.ప్రతిపక్ష నాయకుడు గా రేవంత్ రెడ్డి ఉన్నప్పుడు పోలీస్ నిర్బందం లో మీ ప్రగతి భవన్ గేట్ ను నేను రేవంత్ రెడ్డి, తన్నాము...ఇప్పుడు మేము అధికారం లో ఉన్నాము కాబట్టి ఇప్పుడు మమ్ములను రెచ్చగొట్టకండి అని హితవు పలికారు.

కాంగ్రెస్ ప్రభుత్వం మీద కేటీఆర్,హరీష్ రావు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు..సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న మంచి పనినీ వక్రీకరించి బిఆర్ఎస్ సోషల్ మీడియా చూపిస్తుందని గురువారం గాంధి భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటే ఏంటిదో జనాలకు అందరికీ తెలుసు..గత కాంగ్రెస్ ప్రభుత్వాలను జనాలు చూశారు.ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంనీ కూడా జనాలు చూస్తున్నారు...పాలన బాగుందని అందరూ అంటున్నారు..ప్రభుత్వం కి రేవంత్ రెడ్డి నష్టం చేయడం లేదు.మా కాంగ్రెస్ ప్రభుత్వం మీద,రేవంత్ రెడ్డి మీద బురద చల్లుతున్నారు.ప్రభుత్వం మీదఅబద్దాలను నిరంతరం ప్రచారం చేస్తున్నారని అన్నారు.మీరు మీ పాలన(కేటిఆర్) లో పోలీస్ లతో కొట్టించి మల్లన్న సాగర్ కోసం భూములను గుంజుకోలేదా..అని ప్రశ్నించారు.రాష్ట్రానికి కంపెనీలు రాకుండా బిఆర్ఎస్ వాళ్ళు అడ్డు పడుతున్నారు..మా ప్రభుత్వం బలవంతంగా భూములు గుంజుకోవడం లేదు.మల్లన్న సాగర్ లో మీరు లాఠీ ఛార్జ్ చేసినట్టు మేము చేయించడం లేదు కదా అని అన్నారు.రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకురావడానికి రేవంత్ రెడ్డి,శ్రీదర్ బాబు ఇద్దరు తీవ్ర కృషి చేస్తున్నారు.మల్లన్న సాగర్ లో రైతుల మీద మీరు దాడి చేసిన ఫోటో లను ఈ సందర్భంగా మీడియా కు చూపించారు.మేము లగుచర్ల లో ఎక్కడైనా రైతుల మీద దాడులు చేశామా అని ప్రశ్నించారు...వేములఘాట్ దగ్గర రైతులను కొట్టించింది మీరు కాదా..భూములు ఇవ్వకపోతే మీ సంగతి చూస్తామని మాజీ మంత్రి దయాకర్ రావు గతంలో రైతులను బెదిరించారు.లగు చర్ల లో మేము దాడులు చేశామా చెప్పండి.. ఉంటే ఫోటో లు చూపించండి బిఆర్ఎస్. నేతలు కలెక్టర్ మీద దాడి చేశారు.మీ పాలన కు మా పాలనకు ఉన్న తేడా గమనించండి రైతులారా.. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఖమ్మం రైతులను కొట్టి రైతులకు బేడీలు వేసింది మీరు కాదా కేటీఆర్. బిఆర్ఎస్ వాళ్ళు పదేండ్లు అధికారం లో ఉన్న బిఆర్ఎస్ నాయకులకు రాజా బొగ్గాల ఆకలి తీరలేదు.పదేండ్లు తెలంగాణ ప్రజలకు సరకం చూపించారు.గతంలో ప్రగతి భవన్ఇందిరా పార్కు ఇలా ఎక్కడికి రైతులు వచ్చిన వారి నడ్డి విరగ కొట్టారు..అప్పుడు పోలీస్ వాళ్ళతో రైతులను కొట్టించారు..ఇప్పుడు అధికారులను బిఆర్ఎస్ కార్యకర్తల తో కొట్టిస్తున్నారు.మా పది నెలల పాలనలో ఒక్క రైతు ను అయిన కొట్టామా.భూములను గుంజుకోవడం మా పాలసి కాదు.గ్రామ సభలు పెట్టిన చరిత్ర బిఆర్ఎస్ కు ఉందా...మల్లన్న సాగర్ భూముల విషయం లో గ్రామ సభలు పెట్టరా.మేము గ్రామ సభలు పెడుతున్నాము కదా.కేసీఆర్ కుటుంభం చేసిన కుట్రలు మా ప్రభుత్వం తో కాదు..గతంలో యూనివర్సిటీలో పోలీస్ వాళ్ళు జొరబడి విద్యార్థులను కొట్టారు.లగు చర్ల లో కలెక్టర్ మీద దాడి చేసి కేటీఆర్ అడ్డంగా దొరికిపోయారు. బిఆర్ఎస్ వాళ్ళు అధికారం పోయే సరికి రాబందుల లాగా ప్రజల పై పడ్డారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ఆయనను దించాలని బీజేపీ తో మీరు కుట్రలు చేయలేదా..జనాలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తుంటే మా పై కుట్రలు చేస్తున్నారు..రైతుల కి రుణమాఫీ చేయడం కుట్ర నా..కాంగ్రెస్ ప్రభుత్వం లో హైదారాబాద్ నగరం అభివృద్ధి చెందడం మీకు ఇష్టం లేదా కేటీఆర్.వెనుకబడిన ప్రాంతంలో పరిశ్రమలు పెడితే తప్పా.ప్లానింగ్ ప్రకారం కలెక్టర్ మీద దాడి చేశారు.కొడంగల్ లో రైతులను బయటికి రాకుండా మేము అడ్డుకోలేదు కదా.ప్రభుత్వం ను ఫెయిల్ చేయాలని హరీష్ రావు, కేటీఆర్ కుట్రలు చేస్తున్నారు..మేము ఇచ్చిన హామీలు ఒకోక్కటి అమలు చేసుకుంటూ వస్తున్నాము..బిఆర్ఎస్ దొంగల ముఠా సోషల్ మీడియా మా ప్రభుత్వం ను బధనం చేస్తున్నారన్నారు.మా సోషల్ మీడియా కొంచెం స్లో ఉంది.మేము చేసిన పనులను చెప్పుకోలేక పోతున్నాము.వాళ్ళు చారనా పని చేసి రూపాయి ప్రచారం చేశారు..మేము రూపాయి పని చేసిన ప్రచారం చేసుకోలేక పోతున్నాము...ఏదో ఒకటి అనాలని రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులను అంటున్నారు..ఒక్క ఫ్యాక్టరి కోసం ఇంత చేస్తారా..20 ఎకరాలు రేవంత్ రెడ్డి కి దొరకవ..ఎవరికో చెపితే 50 ఎకరాలు ఎవరు ఇవ్వారా.. కెసీఆర్ చేసిన అప్పులు చూస్తే మాకు నిద్ర పట్టడం లేదు.కేటీఆర్ నాజూకు లీడర్...రేవంత్ రెడ్డి చేస్తున్న పొలిటికల్ అటాకింగ్ కు తట్టుకోలేక పోతున్నారు.. కేటీఆర్ డిప్రెషన్ లో ఉన్నారు.పారిశ్రామిక వేత్తలు తొందరగా రావడానికి ఎయిర్ పోర్ట్ దగ్గర ఫార్మ సిటి పెడుతున్నారు...హరీష్ రావు,కేటీఆర,కిషన్ రెడ్డి, రామ్ చందర్ రావు,సీఎం రేవంత్ రెడ్డి,పొన్నం ప్రభాకర్,శ్రీదర్ బాబు అందరం కలిసి బస్ లో ఎక్కుదాము.. బస్ ప్రయాణం ఎలా ఉందని మహిళలను అడుగుదాం మేము మాట్లాడము.. మహిళల ఆన్సర్ వినండి.లక్ష రుణమాఫీ అయిన రైతుల దగ్గరికి రండి వాళ్ళు చెపుతారు..టీవీలలో పద్దు లబ్ధిదారుల దగ్గరికి వెళదాము..మా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు జనాల దగ్గరికి వచ్చి తెలుసుకునే దమ్ము ఉందా రండి చర్చకు.మీరు చాలెంజ్ కు రండి అంటే చెప్పండి ఆడవాళ్ళ బస్ తో కేటీఆర్ ఇంటికి వస్తాము.మీరు రెడీ నాప్లాన్ ప్రకారం కలెక్టర్ ను వాళ్ల దగ్గరికి తీసుకుని వెళ్లారు..డ్రైవర్ చాక చక్యంతో కలెక్టర్ బయట పడ్డాడు లేకపోతే కలెక్టర్ ప్రాణం పోయేది.రైతులకు మేము నష్టం చేస్తే పోలీస్ బెటాలియన్ లను కొడంగల్ లో దించే వాళ్ళము.గత ప్రభుత్వం లో జనాలు ఎవ్వడైనా సెక్రటేరియట్ కు వెళ్ళారా...మంత్రులను కలిసారా..పాలనలో గాంధీ భవన్ లో, సెక్రటేరియట్ లో ఎప్పటికీ మంత్రులు అందుబాటులో ఉంటున్నారు .సెక్రటేరియట్ లో సీఎం ఎప్పటికీ అందుబాటులో ఉంటున్నారు.పోయిన ప్రభుత్వం లో సీఎం సెక్రటేరియట్ కు రాలేదు ఎవరిని కలవలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి నీ అడ్డుకోవడం కోసం హరీష్ రావు, కేటీఆర్ ప్రయత్నం చేస్తున్నారు..రాహుల్ గాంధీ,ఖర్గే ఇచ్చిన అన్ని హామీలు త్వరలోనే అమలు చేస్తాము..ఇప్పటికే చాలా హామీలు అమలు చేశాము.మేము ప్రజా స్వామ్య యుతంగా ఉన్నాము..మీరు చంపిన స్వేచ్ఛ ను మేము చంపడం లేదు